జాతీయ దినపత్రిక
Postal Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :71 పేజీలు 8 వెల : 5 బుధవారం 26 నవంబర్ 2025






## స్వల్పంగా తగ్గిన బంగారం,వెండి ధరలు



2లో..

### 16 నెలల్లోనే 3 లక్షలకు పైగా
## ఇళ్ళు పూర్తి

ఉగాదిలోగా మరో అయిదు లక్షల ఇళ్లు పూర్తి చేస్తాం
మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడి



2లో..

## మలక్కా ప్రాంతంలో అల్పపీడనం కేంద్రీకృతం

మరో వాయుగుండం ఏర్పడే అవకాశం
రెండు అల్పపీడనాలతో భారీ వర్షాలకు ఛాన్స్



# ఎపిలో కొత్తగా మరో మూడు జిల్లాలు

మార్కాపురం, మదనపల్లె, పోలవరం ఏర్పాటు
కేబినేట్ సబ్ కమిటీ ప్రతిపాదనలకు సిఎం అంగీకారం

అమరావతి: ఎపిలో కొత్తగా మూడు జిల్లాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మార్కాపురం, మదనపల్లె, రంపచోడవరం కేంద్రంగా ఈ జిల్లాలు ఏర్పాటు కానున్నాయి.
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జిల్లాల పునర్విభజన, డివిజన్లు, మండలాల మార్పు చేర్పులపై సచివాలయంలో కీలక సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా మూడు జిల్లాల ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ముందు నుంచి చెబుతున్నట్టుగా మార్కాపురం, మదనపల్లి జిల్లాల ఏర్పాటుకు మంత్రివర్గం ఓకే చెప్పింది. అలాగే రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటుకు అంగీకరించారు. మంత్రుల కమిటీ ఇచ్చిన నివేదికపై సమీక్ష నిర్వహించిన అనంతరం మార్పులు చేర్పులకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. కొత్తగా 5 రెవెన్యూ డివిజన్లను ఏర్పాటు చేసేందుకు కూడా అంగీకరించారు. అనకాపల్లి జిల్లాలో నక్కపల్లి, ప్రకాశం జిల్లాలో అద్దంకి, కొత్తగా ఏర్పాటయ్యే మదనపల్లి జిల్లాలో పీలేరు, నంద్యాల జిల్లాలో బనగానపల్లె, శ్రీసత్యసాయి జిల్లాలో మడకశిర రెవెన్యూ డివిజన్లు ఏర్పాటుకు నిర్ణయించారు. కర్నూలు జిల్లా పెద్ద హరివనాన్ని కొత్త మండలంగా ఏర్పాటుకు నిర్ణయం తీసుకోగా.. ఆదోని మండలాన్ని విభజించి
కొత్త మండలం ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి ఓకే చెప్పారు. ఇక కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు సంబంధించి ప్రభుత్వం నోటిఫికేషన్‌ను విడుదల చేయనుంది.

### ఏపీ లాజిస్టిక్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్
## కార్పొరేషన్ ఏర్పాటు

### రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్



అమరావతి: లాజిస్టిక్స్ రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చేలా ప్రభుత్వం కృషి మొదలు పెట్టింది. ఇందుకోసం ప్రత్యేకంగా కార్పోరేషన్ ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు సిఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారు. ఏపీ లాజిస్టిక్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏపీ-లింక్ ద్వారా లాజిస్టిక్స్ రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు



2లో..

## భారతీయ సాంస్కృతిక చైతన్యానికి సాక్షి అయోధ్య

రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేటితో పూర్ణాహుతి
ధర్మ ధ్వజం భారతీయ సంస్కృతి పునర్వికాసానికి చిహ్నం
ధ్వజారోహణతో శతాబ్దాల నాటి గాయాలు మానిపోయాయి
అయోధ్య రామాలయ ధ్వజారోహణ కార్యక్రమంలో ప్రధాని మోడీ



2లో..

## ఎన్నికల కోసమే ఇందిరమ్మ చీరలు

అరకొరగా మహిళలకు పంపిణీ
మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



# 'స్థానిక' ఎన్నికలకు సైరన్

మూడు విడతల్లో ఎన్నికల నిర్వహణ
డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పోలింగ్
అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్
రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వెల్లడి

రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ నేటి నుంచే అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 29న ఎన్నికల షెడ్యూల్ ప్రకటించాం.

2లో..



2లో..

## జిహెచ్ఎంసి పరిధి మరింత విస్తరణ

ఓఆర్ఆర్ లోపలా, బయట ఉన్న మున్సిపాలిటీల విలీనం
మొత్తం 27 మున్సిపాలిటీలను జిహెచ్ఎంసిలో విలీనం
కొత్తగా మరో విద్యుత్ డిస్కమ్ ఏర్పాటుకు నిర్ణయం
ఎన్‌టిపిసి ఆధ్వర్యంలో రామగుండంలో పవర్ ప్లాంట్ ఏర్పాటు
పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ విభాగంలో పెట్టుబడులకు ఆహ్వానం
తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయాలు

## ఆదోని నియోజకవర్గం అభివృద్ధికి హామీ

మంత్రి నారా లోకేశ్‌తో గుడిసె ఆదికృష్ణమ్మ భేటీ



కర్నూలు: ఆదోని నియోజకవర్గం అభివృద్ధికి సహకరిస్తామని మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి గుడిసె ఆదికృష్ణమ్మ తెలిపారు. మంగళగిరిలో నారా లోకేష్ ను కలిసి ఆదోనిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించామని ఆమె విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఆదోని జిల్లాగా ఏర్పాటుకు పునరాలోచన చేయలన్నారు. జిల్లాగా ఏర్పడే అన్ని అర్హతలు ఆదోని కి ఉందన్నారు. చాలా సంవత్సరాల నుండి ప్రజల్లో ఉన్న డిమాండ్‌ను గౌరవించాలని కోరామన్నారు. 44 గ్రామాలు కలిగి ఒకే మండలంగా ఉందని ఆదోనిని 3 మండలాలుగా విభజన చేయాలని కోరామన్నారు. పరిపాలన సులభతరం కావడానికి, ప్రజలకు సేవలు త్వరగా అందడానికి ఆదోని ప్రాంతాన్ని 3 మండలాలుగా విభజించాలని విన్నవించగా సానుకూలంగా స్పందించారన్నారు. మౌలిక వసతుల అభివృద్ధి కొరకు రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధిదీపాలు వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరామన్నారు. యువతకు ఉపాధి ఉద్యోగాలు కల్పనకు పరిశ్రమలు నెలకొల్పాలని ఆదోని పరిసర ప్రాంతాల్లో పరిశ్రమలు, స్టార్టప్ సపోర్ట్, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు స్థాపించాలని కోరామన్నారు. ఆరోగ్యం , విద్యా రంగాల బలోపేతం ప్రభుత్వ ఆసుపత్రిని ఆధునికీకరించడం, కొత్త కోర్సులు అందుబాటులో ఉండేలా కాలేజీలు ఏర్పరచాలని మంత్రి లోకేష్ కు అభ్యర్థించామన్నారు.
ఆదోని స్థితిగతులపై తనతో పూర్తి సమాచారం ఉందని అక్కడ ప్రజలకు మేలు కలిగేలా చర్యలు తీసు కుంటామని నారా లోకేష్ హామీ ఇచ్చినట్లు ఆమె తెలిపారు.



2లో..

## నగరంలో ఉన్న విలువైన భూములు హాంఫట్

9,292 ఎకరాలు ధారాదత్తం చేసేందుకు హిల్ట్ పాలసీ
రాష్ట్ర ప్రజల భవిష్యత్తును తాకట్టు పెడుతున్న సిఎం రేవంత్
రాత్రికి రాత్రే బిలియనీర్ కావాలన్న లక్ష్యంతో కదుపుతున్న పావులు
బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ విమర్శలు

విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై విద్యార్థి లోకం ఉద్యమించాలి ప్రతి విద్యార్థి దీనిని తిప్పి కొట్టేలా సాగాలి విద్యార్థి విభాగం నాయకులతో కెటిఆర్

ఉదయం

# ఎన్నికల కోసమే ఇందిరమ్మ చీరలు

సిద్దిపేట: కేసీఆర్ ప్రతి బతుకమ్మ పండగకి 18 ఏళ్లు నిండిన 1.30కోట్ల మంది మహిళలకు చీరలు అందిస్తే.. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎస్‌హెచ్‌జీ గ్రూప్‌లో ఉన్న 46లక్షల మందికే చీరలు ఇస్తున్నారని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి నేత హరీశ్‌రావు విమర్శించారు. కేవలం ఎన్నికల కోసమే ఇదంతా చేస్తున్నారని అన్నారు. సిద్దిపేట జిల్లాలో 3.83లక్షల మంది మహిళలుంటే 1.99లక్షల మందికే చీరలు ఇచ్చారని చెప్పారు. జిల్లా కలెక్టరేట్‌లో స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తీరుపై విమర్శలు గుప్పించారు. కేసీఆర్ పండగ.. పండగకి సంక్షేమ పథకాలు ఇస్తే రేవంత్‌రెడ్డి ఓట్ల ఓట్లకు సంక్షేమ పథకాలు ఇస్తున్నారని హరీశ్‌రావు విమర్శించారు.ఒక్క ఏడాదికి మాత్రమే చీర ఇచ్చి సారె పెట్టానని రేవంత్‌రెడ్డి అంటున్నారు. చీర ఇచ్చాను సర్పంచ్ ఎన్నికల్లో మహిళలంతా ఓట్లు వేయండని చెబుతున్నారని మండిపడ్డారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఇస్తానన్న నెలకు రూ.2,500 సంగతి ఏమైంది? రెండు చీరలు ఇస్తామని చెప్పి ఒక్కటే ఇచ్చిన మీకు మహిళలు ఎందుకు ఓటేయ్యాలి? పట్టణ ప్రాంతాల్లో ఎన్నికలు లేవు కాబట్టి చీరలు లేవు.. వడ్డీలేని రుణాలు లేవు. మహిళా సంఘాలు రూ.25వేల కోట్ల రుణాలు తీసుకుంటే రూ.5వేల కోట్లకు మాత్రమే వడ్డీలేని రుణం వస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం 20 పైసలు ఇస్తూ 80 పైసలు ఎగనామం పెడుతోంది. మొత్తం డబ్బులకు వడ్డీలేని రుణాలు ఇవ్వాలి. గతంలో స్త్రీనిధి
కింద వడ్డీలేని రుణాలు ఇచ్చాం. ఇప్పుడు ఇవ్వట్లేదు. ప్రభుత్వం సిద్దిపేట జిల్లాలోని మహిళా సంఘాలకు ఒక్క ఆర్టీసీ బస్సు ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘాలకు వెయ్యి మెగావాట్ల సోలార్ పవర్ ఇస్తామని నేటికి రెండేళ్లు అయినా ఒక్క మెగావాట్ పవర్ కూడా పెట్టలేదన్నారు.

# నగరంలో ఉన్న విలువైన భూములు హాంఫట్

హైదరాబాద్,నవంబర్25(ఆర్ఎన్ఎ): సిఎం రేవంత్ రెడ్డి అవినీతి కోసమే హిల్ట్ పాలసీ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. 9,292 ఎకరాలు ధారాదత్తం చేసేందుకు హిల్ట్ పాలసీ అని అన్నారు. విద్యార్థులు, రాష్ట్ర ప్రజల భవిష్యత్తును తాకట్టు పెడుతూ రేవంత్ సర్కార్ హిల్ట్ పాలసీకి నిర్ణయం తీసుకుందని కేటీఆర్ అన్నారు. ఒకప్పుడు పరిశ్రమలు, ప్రజల ఉపాధి కోసం ఇచ్చిన భూములను ప్రైవేటు వ్యక్తులు అపార్ట్‌మెంట్లు కడతామంటే ప్రభుత్వం అనుమతినిస్తోందని తెలిపారు. దాదాపు 9,292 ఎకరాలు ధారాదత్తం చేసేందుకు హిల్ట్ పాలసీని తీసుకొస్తున్నారని కేటీఆర్ తెలిపారు. దాదాపు ఆ భూములన్నింటికీ రేవంత్ సోదరులు, అనుయాయులు ఒప్పందాలు చేసుకున్నారని పేర్కొన్నారు. లక్షన్నర గజం విలువ చేసే భూమికి 10 వేలు కడితే చాలని పాలసీ తెచ్చారని తెలిపారు. పారిశ్రామిక వాడల భూములను అమ్మి 4-5లక్షల కోట్ల కుంభకోణం చేయాలని చూస్తున్నాడని అన్నారు. అంబానీ, అదానీలను ఒకే దెబ్బకు క్రాస్ చేయాలని రేవంత్ రెడ్డి స్కెచ్ వేశారని తెలిపారు. రేవంత్ రెడ్డి మనుమలు, మునిమలు కూర్చొని తిన్నా కూడా అరిగిపోని ఆస్తిని వెనకేసుకోవాలని ఈ స్కామ్‌కు తెరతీశాడని చెప్పారు.
50-60 ఏళ్లుగా హైదరాబాద్‌లో 21 పారిశ్రామికవాడలు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. ప్రజల భూములు తీసుకుని ప్రభుత్వం పరిశ్రమలకు ఇచ్చిందని చెప్పారు. నగరం విస్తరిస్తున్న కొద్దీ పరిశ్రమలు మధ్యలోకి వచ్చాయని తెలిపారు. మేం అధికారంలో ఉన్నప్పుడు కూడా పారిశ్రామిక భూముల రెగ్యులరైజేషన్ ప్రతిపాదనలు వచ్చాయని తెలిపారు. కాలుష్యం లేని పరిశ్రమలు లేదా కంపెనీలు ఏర్పాటు చేయాలని సూచించామని చెప్పారు. అందుకే మేం గ్రిడ్ పాలసీ తీసుకొచ్చామని చెప్పారు. గతంలో 50 శాతం ఐటీ ఆఫీసులకు, 50 శాతం ఇతర అవసరాల కోసం ప్రభుత్వానికి తగిన ఫీజులు కట్టినంకనే అవకాశం ఇచ్చామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రైవేటు వ్యక్తుల లాభం కోసం ధారాదత్తం చేస్తోందని అన్నారు. భూదందాపై విద్యార్థి నాయకులు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. హిల్ట్ పాలసీపై కౌన్సిల్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు నిలదీశారని కేటీఆర్ గుర్తుచేశారు.తెలంగాణ వనరులను కాపాడుకునే బాధ్యత విద్యార్థులకు కూడా ఉందని తెలిపారు. విద్య, ఉపాధి, కాంట్రాక్టులు, రాజకీయాల్లో 42 శాతం కోటా ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చారని పేర్కొన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు కాంగ్రెస్ అనేక హామీలిచ్చిందని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ల పెంపు కోర్టు ఆపింది.. మిగతావి ఎవరు ఆపారని ప్రశ్నించారు. అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే ముస్లింలందరికీ న్యాయం జరుగుతుందా అని ప్రశ్నించారు. ముస్లింలకు 4 వేల కోట్లు బ్జడెట్‌లో పెడతామని.. పెట్టలేదని మండిపడ్డారు. తెలంగాణపై బీఆర్ఎస్‌కు ఉన్న ప్రేమ ఏ పార్టీకి ఉండదని కేటీఆర్ అన్నారు. తెచ్చిన తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే అని పేర్కొన్నారు. తెలంగాణ వనరులను కాపాడుకునే బాధ్యత విద్యార్థులకు కూడా ఉందని తెలిపారు. కాంగ్రెస్ అరాచకాలపై విద్యార్థి రణభేరీ మోగించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. నాయకులు సమాజం నుంచి వస్తారు.. నాయకుల చుట్టూ తిరిగితే నాయకులు కారని వ్యాఖ్యానించారు.

## 16 నెలల్లోనే 3 లక్షలకు పైగా ఇళ్ళు పూర్తి

అమరావతి: 16 నెలల్లోనే 3 లక్షలకు పైగా ఇళ్ళు పూర్తి చేసినట్లు మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు. మరో అయిదు లక్షల ఇళ్లు ఉగాదిలోగా పూర్తి చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇంత వరకు ప్రారంభం కాని ఇళ్లు 3 లక్షల 30 వేల ఇళ్లు ఉన్నాయని వివరించారు. 15.59 లక్షల ఇళ్లు ఈ అయిదేళ్ళలో ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. ఇది మంచి ప్రభుత్వమనే స్ఫూర్తితో సీఎం, మంత్రులు పనిచేస్తున్నామని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. టెక్నాలజీ సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో ముందుంటున్నామన్నారు.గృహనిర్మాణ శాఖ విషయంలో మూడు లక్షల ఇళ్లు పూర్తి చేసిన సందర్భంగా కీ హ్యాండోవర్ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఆ కార్యక్రమాన్ని కూడా వైసీపీ వివాదం చేసిందని మండిపడ్డారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు 8 లక్షల 627 ఇళ్లు పూర్తయ్యాయని గుర్తుచేశారు. అలాగే జగన్ సీఎంగా ఉన్నప్పుడు కేవలం 6 లక్షలు మాత్రమే పూర్తయ్యాయని తెలిపారు. హౌసింగ్ ఫర్ ఆల్ అని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని రివ్యూలో ముఖ్యమంత్రి చెప్పారన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి గృహప్రవేశం చేయిస్తామని చెప్పారు.

# మోగిన స్థానిక ఎన్నికల నగారా




హైదరాబాద్: తెలంగాణలో పంచాయతీ ఎన్నికల నగారా మోగింది. మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ మేరకునోటిఫికేషన్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. మంగళవారం సాయంత్రం నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఈ మేరకు వివరాలు వెల్లడించారు. మొత్తం మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించబోతున్నట్లు చెప్పారు. డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పోలింగ్ నిర్వహించబోతున్నట్లు చెప్పారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపడతామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ నేటి నుంచే అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 29న ఎన్నికల షెడ్యూల్ ప్రకటించాం. కొన్ని కారణాల వల్ల అక్టోబర్ 9న షెడ్యూల్‌పై స్టే విధించారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ ఓటర్లు 1.66 కోట్ల మంది ఉన్నారు. 4,200 సర్పంచ్ స్థానాలకు, 37,440 వార్డులకు తొలి దశలో ఎన్నికలు నిర్వహిస్తాం అని ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. గురువారం నుంచి తొలి విడత పోలింగ్‌కు సంబంధించిన నామినేషన్లు స్వీకరించనున్నారు. రెండో విడత ఎన్నికలకు ఈ నెల 30 నుంచి, మూడో విడత ఎన్నికలకు డిసెంబర్ 3 నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. రెండో విడతలో 4,333 సర్పంచ్ స్థానాలు, 38,350 వార్డులకు పోలింగ్ జరగనుండగా.. మూడో విడతలో 4,159 సర్పంచ్ స్థానాలు, 36,452 వార్డులకు పోలింగ్ నిర్వహించనున్నారు.

# జిహెచ్ఎంసి పరిధి మరింత విస్తరణ




హైదరాబాద్: జీహెచ్ఎంసీని విస్తరించేందుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. హైదరాబాద్‌ను ఆనుకుని ఉన్నా 27 మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశమైన మంత్రివర్గం సుమారు 4 గంటలకుపైగా వివిధ అంశాలపై చర్చించింది. రాష్ట్ర మంత్రి వర్గం తీసుకున్న నిర్ణయాలను డిప్యూటి సిఎం,మంత్రి శ్రీధర్‌బాబు,జూపల్లి కృష్ణారావులు మీడియాకు వెల్లడించారు. హైదరాబాద్ తెలంగాణ కోర్ అర్బన్ ఏరియా పరిధిలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లన్నీ జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఔటర్ రింగ్ రోడ్ లోపల, బయట, ఓఆర్ఆర్‌ను ఆనుకొని ఉన్న 27 అర్బన్ లోకల్ బాడీస్ (మున్సిపాలిటీ, కార్పొరేషన్లను) జీహెచ్ఎంసీలో విలీనం చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పెద్ద అంబర్‌పేట్, జల్‌పల్లి, శంషాబాద్, తుర్కయంజాల్, మణికొండ, నార్సింగి, ఆదిభట్ల, మేడ్చల్, నాగారం, దమ్మాయిగూడ, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట, తుక్కుగూడ, కొంపల్లి, దుండిగల్, బొల్లారం, తెల్లాపూర్, అమీన్‌పూర్, బడంగ్‌పేట్, బండ్లగూడ జాగీర్, మీర్‌పేట, బోడుప్పల్, నిజాంపేట్, పీర్జాదిగూడ, జవహర్‌నగర్ మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీంతో హైదరాబాద్ పరిధి మరింత పెరుగుతందన్నారు. అంతేకాకుండా మరో విద్యుత్ డిస్కమ్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రులు తెలిపారు. కొత్త డిస్కమ్ పరిధిలోకి లిఫ్ట్ ఇరిగేషన్ కనెక్షన్లు, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై, వ్యవసాయ కనెక్షన్లు, మిషన్ భగీరథ కనెక్షన్లు వస్తాయన్నారు. వచ్చే పదేళ్లలో విద్యుత్ డిమాండ్‌కు అవసరమైన ఏర్పాట్లపై చర్చినట్లు వివరించారు. ఈ క్రమంలోనే 3వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ కొనుగోలు చేయాలని, ఈ మేరకు త్వరలోనే టెండర్లు పిలవాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ క్రమంలో 2 వేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ కొనుగోలుకు కేబినేట్ ఆమోదించింది. పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ విభాగంలో పెట్టుబడుల ఆహ్వానించాలన ఇనిర్ణయించారు. రాష్ట్రంలో పలు చోట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అనువైన ప్రాంతాలున్నాయి. పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్లను నెలకొల్పేందుకు ముందుకొచ్చే కంపెనీలు, పెట్టుబడిదారులకు అనుమతి ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇప్పటికే డిస్కమ్‌ల వద్ద ఉన్న ఎంవోయూలను కూడా పరిశీలించాలని నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో 10 వేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అనుమతులు ఇవ్వాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈ ప్లాంట్ల ఏర్పాటుకు
ఆసక్తి ప్రదర్శించే కంపెనీలకు ప్రభుత్వమే అవసరమైన భూమిని కేటాయించి, నీళ్లను అందిస్తుంది. ఈ ప్లాంట్లలో ఉత్పత్తి చేసే విద్యుత్‌ను ముందుగా మన డిస్కమ్‌లకే అమ్మాలనే షరతుతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంటుంది.కొత్త పరిశ్రమలకు సొంతగా విద్యుత్ తయారీ చేసుకునేందుకు అనుమతి ఇవ్వనున్నారు. ఎన్టీపీసీ ఆధ్వర్యంలో రామగుండంలో 800 మెగావాట్ల ప్లాంట్ నిర్మాణం కోసం
కేబినేట్ ఆమోదించింది. పాల్వంచ, మక్తల్‌లోనూ ప్లాంట్ల నిర్మాణ అవకాశాలపై పరిశీలన చేయాలని నిర్ణయించారు. హైదరాబాద్‌ను 3 సర్కిళ్లుగా విభజించి భూగర్భ కేబుల్ విద్యుత్ వ్యవస్థ ఏర్పాటుకు నిర్ణయించారు. భూగర్భ విద్యుత్ వ్యవస్థతోపాటు టీ ఫైబర్ కేబుళ్ల ఏర్పాటు చేయనున్నారు. భద్రాద్రి జిల్లా దుమ్ముగూడెం మండలం పెద్దనల్లవెల్లిలో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటుకు 20 ఎకరాల స్థలం కేటాయింపునకు ఆమోదించారు. అలాగే ములుగు జిల్లా జగ్గన్నపేటలో స్పోర్ట్స్ స్కూల్‌కు 40 ఎకరాలు కేటాయింపు ఇవ్వనున్నారు. జూబ్లీహిల్స్‌తోపాటు రాష్ట్రంలో మరికొన్ని అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌ల ఏర్పాటుకు నిర్ణయించారు.

# భారతీయ సాంస్కృతిక చైతన్యానికి సాక్షి అయోధ్య





అయోధ్య: భారతీయ సాంస్కృతిక చైతన్యానికి సాక్షిగా అయోధ్య నిలిచిందని దేశ ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. అయోధ్య రామాలయం శిఖరంపై జెండాను ఎగురవేసిన అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. జై శ్రీరామ్ నినాదంతో ప్రధాని మోదీ తన ప్రసంగాన్ని ప్రారంభిం చారు. రామభక్తుల సంకల్పం సిద్ధించిందన్నారు. రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేడు పూర్ణాహుతి జరిగిందని చెప్పారు. ధర్మ ధ్వజం కేవలం జెండా కాదని..భారత సంస్కృతి పునర్వికాసానికి చిహ్నమని ప్రధాని మోదీ అభివర్ణించారు. సంకల్పం, సఫలతకు ఈ ధ్వజం చిహ్నమని పేర్కొన్నారు. ధర్మ ధ్వజం శ్రీరాముడి సిద్ధాంతాలను ప్రపంచానికి చాటుతుందన్నారు. ధర్మ ధ్వజం ప్రపంచానికి ఒక స్ఫూర్తి, ప్రేరణ ఇస్తుందని స్పష్టం చేశారు. కర్మ,కర్తవ్యాల ప్రాముఖ్యాన్ని ధర్మ ధ్వజం వివరిస్తుందన్నారు. పేదలు, దుఃఖితులు లేని సమాజాన్ని మనం ఆకాంక్షిస్తున్నామని ప్రధాని మోదీ తెలిపారు. ఈ ధ్వజారోహణ కార్యక్రమంతో శతాబ్దాల నాటి గాయాలు మానిపోయాయన్నారు. ఒక వ్యక్తి పురుషోత్తముడిగా ఎలా ఎదిగారో అయోధ్య చెబుతుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయోధ్యలో ధ్వజారోహణ కార్యక్రమంతో శతాబ్దాల నాటి గాయాలు మానిపోయానని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారతీయ సాంస్కృతిక చైతన్యానికి అయోధ్య సాక్షిగా నిలిచిందన్నారు. రామభక్తుల సంకల్పం సిద్ధించింది. కోట్లాది మంది కల సాకారమైంది. శతాబ్దాల నాటి గాయాలు, బాధల నుంచి నేడు ఉపశమనం లభించింది. 500 ఏళ్లుగా ఉన్న సమస్య పరిష్కారమైంది. ఈ ఆలయ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నమస్కరిస్తున్నా. రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేడు పూర్ణాహుతి జరిగింది. ధర్మధ్వజం కేవలం జెండా కాదు.. భారతీయ సంస్కృతి పునర్వికాసానికి చిహ్నం. సంకల్పం, సఫలతకు ఈ ధ్వజం ప్రతీక. శ్రీరాముడి సిద్ధాంతాలను ఈ జెండా ప్రపంచానికి చాటుతుంది. స్ఫూర్తి, ప్రేరణను ఇస్తుంది. కర్మ, కర్తవ్యాల ప్రాముఖ్యాన్ని ధర్మధ్వజం చెబుతుందని మోదీ పేర్కొన్నారు. రాముడు కులం చూడడు.. కేవలం భక్తి మాత్రమే చూస్తాడు. ధర్మధ్వజంపై కోవిదార్ వృక్షం మన ఇతిహాసాల వైభవానికి ప్రతీకగా నిలుస్తుందని ప్రధాని తెలిపారు. అయితే మన చుట్టూ కొందరు ఇంకా బానిస భావజాలంతో ఉన్నారు. రాముడు ఓ కాల్పనిక వ్యక్తి అని వారు అంటున్నారు. అలాంటి బానిస భావజాలం ఉన్న వ్యక్తులకు చోటు ఇవ్వొద్దు. భారత్‌లో ప్రతి ఇంట్లో, ప్రతి మనసులో రాముడు ఉన్నాడు. ప్రజాస్వామ్యానికి భారత్ పుట్టినిల్లు. ఇది మన డీఎన్ఏలోనే ఉంది. శతాబ్దాల క్రితమే భారత్‌లో ప్రజాస్వామ్య విధానం ఉంది. తమిళనాడులోని ఉత్తర మేరూర్ శాసనం ప్రజాస్వామ్యం గురించి చెబుతోంది. వచ్చే వెయ్యేళ్లు భారత్ తన శక్తిని ప్రపంచానికి చాటాలి. మానవ వికాసానికి అయోధ్య కొత్త నమూనా ఇస్తుందని మోదీ వ్యాఖ్యానించారు. కాషాయ జెండా సూర్యవంశానికి చిహ్నమని, ఓం అక్షరం.. కోవింద వృక్షం .. రామరాజ్యానికి సంకేతంగా నిలుస్తుందన్నారు. సంకల్పానికి, సక్సెస్‌కు ఈ జెండా చిహ్నమన్నారు. వందేళ్ల పోరాటానికి.. రాబోయే వేల శతాబ్దాలకు ఈ జెండా రాముడి విలువలను చాటుతుందన్నారు. సత్యమే ధర్మం అని ప్రధాని మోదీ అన్నారు. వివక్ష, బాధ ఉండకూడదని, శాంతి.. సంతోషం ఉండాలన్నారు. పేదరికం ఉండకూడదని, ఎవరూ నిస్సహాయంగా ఉండరాదన్నారు. గుడికి రాలేని వారు, గుడిపై ఎగురుతున్న జెండాను చూసినా.. వారికి అంతే పుణ్యం దక్కుతుందని మన గ్రంథాలు చెబుతాయని, చాలా దూరం నుంచి కూడా జెండాను చూసి రామ్‌లల్లా పుట్టిన ప్రదేశం ఇదే అన్న ప్రేరణ పొందవచ్చు అన్నారు. ఈ అద్భుతమైన సందర్భంలో కోట్లాది మంది రామ భక్తులకు హృదయ పూర్వక గ్రీటింగ్స్ చెబుతున్నట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. రామాలయ నిర్మాణం కోసం సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. రామాలయ
నిర్మాణంలో పాల్గొన్న ప్రతి ఒక్క కార్మికుడు, కళాకారుడు, ప్లానర్, ఆర్కిటెక్ట్, వర్కర్‌కు ప్రధాని మోదీ అభినందనలు తెలిపారు.

# మలక్కా ప్రాంతంలో అల్పపీడనం కేంద్రీకృతం

విశాఖపట్నం: బంగాళాఖాతంలో నెలకొంటున్న పరిస్థితులు వాతావరణ నిపుణులను ఆశ్చర్యపరుస్తున్నాయి. ఒక అల్పపీడనం కొనసాగుతుండగానే.. మరోటి ఏర్పడే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ రెండు అల్పపీడనాలూ మనుగడ కోసం పోటీ పడనున్నాయి. రాబోయే రోజుల్లో రెండూ కలిసిపోయే అవకాశముంది. మలక్కా జలసంధి సమీపంలో ప్రస్తుతం తీవ్ర అల్పపీడనం కొనసాగుతోంది. ఇది పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ మంగళవారం నాటికి వాయుగుండంగా, గురువారంలోగా తుపానుగా బలపడుతుందని భారత వాతావరణ విభాగం అంచనా వేస్తోంది. ఇది తుపానుగా బలపడేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో రాష్ట్రంపై మరోసారి వరణుడు తన ప్రతాపం చూపనున్నాడు. ఈనెలాఖరున రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. రైతులు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేసింది. మలక్కా జలసంధి ప్రాంతంలో తీవ్ర అల్పపీడనం కేంద్రీకృతమై ఉందని పేర్కొంది. రాగల 6 గంటల్లో ఇది పశ్చిమ - వాయవ్య దిశగా కదులుతూ అదే ప్రాంతంలో వాయుగుండంగా మారే అవకాశం ఉందని వెల్లడించింది. ఆ తదుపరి 48 గంటల్లో దక్షిణ బంగాళాఖాతంలో తుఫానుగా బలపడే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే ఉపరితల ఆవర్తన ప్రభావంతో కొమోరిన్, నైరుతి బంగాళాఖాతం, శ్రీలంక పరిసర ప్రాంతాల్లో మరో అల్పపీడనం ఇప్పటికే కేంద్రీకృతమై ఉన్నట్లు చెప్పింది. రాబోయే 24 గంటల్లో అల్పపీడనం బలపడే అవకాశం ఉందని తెలిపింది. దీని ప్రభావంతో శనివారం నుంచి మంగళవారం వరకు కోస్తాంధ్ర, రాయలసీమలో అక్కడక్కడ మోస్తరు వర్షాలు... పలు చోట్ల భారీ వర్షాలు కూడా కురిసే అవకాశం ఉందని తెలిపింది. గురువారం నుంచి మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళరాదని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. వేటకు వెళ్లిన మత్స్యకారులు వెంటనే తిరిగి రావాలని అధికారులు సూచించారు. వర్షాల నేపథ్యంలో రైతులకు కూడా వాతావరణ అధికారులు కీలక సూచనలు చేశారు. మరో మూడు రోజుల్లో వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తమై వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ
అధికారులు హెచ్చరించారు. అయితే తుఫాన్ తదుపరి కదలికలపై మరింత స్పష్టత రావాల్సి ఉంది. గత గణాంకాల ప్రకారం.. నవంబరులో ఏర్పడే తుపాన్లు చాలావరకు పశ్చిమబెంగాల్, బంగ్లాదేశ్ వైపు వెళు తుంటాయి. కొన్ని మాత్రం ఏపీ, తమిళనాడు తీరాలను తాకాయి. సాధారణంగా అల్పపీడనం ఏర్పడ్డాక దాని గమనంపై దాదాపు స్పష్టత వస్తుంది. ఇప్పటివరకు దీనిపై సరైన స్పష్టత లేదని, తుపానుగా బలపడిన తర్వాతే దీని దిశ, గమనం, తీరాన్ని తాకే కేంద్రంపై అంచనాకు రాగలమని నిపుణులు తెలిపారు.
కొమొరిన్ ప్రాంతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో మంగళవారం నైరుతి బంగాళాఖాతంలో కొమొరిన్, శ్రీలంక పరిసరాల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశముందని ఐఎండీ తెలిపింది. తర్వాత ఇది మరింత బలపడుతుందని అంచనా వేస్తోంది. వీటి ప్రభావంతో మంగళ, బుధవారాల్లో కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురవొచ్చని ఐఎండీ తెలిపింది. 29న రాయలసీమ, దక్షిణ కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు, 30న బాపట్ల, ప్రకాశం, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, వైఎస్సార్ కడప, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తోంది. సముద్రం అలజడిగా మారనున్న నేపథ్యంలో గురు, శుక్రవారాల్లో మత్స్యకారులు వేటకు వెళ్లరాదని సూచించింది. ఇప్పటికే వెళ్లిన మత్స్యకారులు గురువారం లోగా ఒడ్డుకు చేరుకోవాలని విజ్ఞప్తి చేసింది. మలక్కా జలసంధి సమీపంలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం.. వాయుగుండంగా బలపడుతుందని, ఈ నెల 30 నాటికి బలహీనడపతుందని పలు వాతావరణ నమూనాలు అంచనా వేస్తున్నాయి. కొమొరిన్ ప్రాంతంలో ఏర్పడనున్న అల్పపీడనం తర్వాత బలపడుతుందని, డిసెంబరు 1 నాటికి తమిళనాడు, దక్షిణ కోస్తా మధ్యలో తీరం దాటుతుందని సూచిస్తున్నాయి.

## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025

### ముఖ్యమంత్రి సమీక్ష సమావేశాలు ప్రారంభం

హైదరాబాద్: డిసెంబర్ 8, 9 తేదీల్లో నిర్వహించే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 నిర్వహణ, సంబంధిత ఏర్పాట్లపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వివిధ విభాగాల వారీగా సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్ కు తుది మెరుగులు దిద్దుతున్నారు. మంగళవారం నుంచి నవంబర్ 30 వరకు కమాండ్ కంట్రోల్ సెంటర్లో వరుసగా ఈ సమీక్ష సమావేశాలు జరుగుతాయి. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్బాబు వరుసగా జరిగే అన్ని సమావేశాల్లో పాల్గొంటారు. ఆయా విభాగాల సమీక్షలో సంబంధిత మంత్రులు పాల్గొంటారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ నిర్వహణ ఏర్పాట్లు తదితర అంశాలపై మంగళవారం సీఎంతో పాటు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు, ఆయా విభాగాల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు పాల్గొన్నారు. బుధవారం మౌలిక వసతులు, అభివృద్ధిపై సీఎంతో పాటు మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, సీతక్క, మోహమ్మద్ అజరుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి.. సంబంధిత విభాగాల అధికారులు పాల్గొంటారు. నవంబర్ 28న విద్య, యువజన సంక్షేమంపై సాయంత్రం 4 గంటలకు సీఎంతో పాటు మంత్రులు వాకాటి శ్రీహరి, వివేక్ వెంకటస్వామి, సంబంధిత విభాగాల అధికారులతో సమీక్షిస్తారు. సాయంత్రం 6 గంటలకు టూరిజం, టెంపుల్ టూరిజంపై మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ సంబంధిత అధికారులతో సమీక్షిస్తారు. నవంబర్ 29 వ్యవసాయం, సంక్షేమ విభాగాలతో సాయంత్రం 4 గంటలకు: మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, వాకాటి శ్రీహరి సంబంధిత అధికారులుతో సమీక్షిస్తారు. సాయంత్రం 6 గంటలకు మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , సీతక్క, మోహమ్మద్ అజరుద్దీన్ పాల్గొంటారు. నవంబర్ 30న ఆరోగ్య రంగంపై సీఎంతో పాటు మంత్రి దామోదర్ రాజనరసింహ సంబంధిత అధికారులు పాల్గొంటారు.

## రాయలసీమలో ఉద్యాన పంటలకు ప్రోత్సాహం

అమరావతి: ఉద్యానవన పంటల ద్వారా రాయలసీమ రైతుల ఆదాయం పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. రాయలసీమలో హార్టికల్చర్ పంటల సాగుకు సబ్సిడీలు, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్‌తో చేయూతను ఇచ్చే అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఉద్యానవన పంటల ద్వారా రాయలసీమ రైతుల ఆదాయం పెంచేందుకు ప్రణాళిక అమలుపై మంత్రులు, అధికారులతో సీఎం సమావేశమయ్యారు. కేంద్ర ప్రభుత్వ పథకమైన పూర్వోదయ పథకంలో భాగంగా రాయలసీమలో ఉద్యాన పంటల అభివృద్ధిపై సమావేశంలో చర్చించారు. రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో 92 క్లస్టర్ల ద్వారా హార్టికల్చర్ సాగును ప్రోత్సహించేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తోంది. 5.98 లక్షల మంది ఉద్యాన రైతులకు మరింత లబ్ది కలిగేలా ప్రణాళికను సిద్ధం చేస్తోంది. డ్రిప్, సాగునీరు, రవాణా, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, పంచాయతీ రాజ్ రోడ్లు, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు, గోడౌన్లు, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించం ద్వారా హార్టికల్చర్ రైతుల ఆదాయం పెంచేందుకు చర్యలు చేపట్టింది.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# సమాచారం ఇవ్వకుండా సచివాలయాన్ని ప్రారంభించిన పంచాయతీ కార్యదర్శి పై ఎంపీడీవోకు స్థల దాత ఫిర్యాదు

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



మండల కేంద్రమైన తుగ్గలి లో సమాచారం ఇవ్వకుండా నూతన సచివాలయాన్ని ప్రారంభించిన తుగ్గలి గ్రామపంచాయతీ కార్యదర్శి రామకృష్ణ పై నూతన గ్రామ సచివాలయ భవనం స్థల దాత డాక్టర్ సీతారామ శర్మ కుమారుడు రవి శర్మ మంగళవారం ఎంపీడీవో విశ్వమోహనకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సచివాలయ భవనం స్థల దాత డాక్టర్ సీతారామ శర్మ కుమారుడు రవి శర్మ మాట్లాడుతూ సర్వే నంబర్ 760 నందు తమ గ్రామానికి మంజూరైన సచివాలయ భవనం నిర్మాణ కోసం స్థలం కావలెను అని ప్రభుత్వ అధికారులు అడుగగా వెంటనే లక్షల విలువ చేసే 25 సెట్ల స్థలాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. అయితే తమ స్థలం నందు నిర్మించిన సచివాలయ భవనం ప్రారంభోత్సవం చేసే కార్యక్రమానికి గ్రామపంచాయతీ కార్యదర్శి రామకృష్ణ మమ్ములను ఆహ్వానించలేదని, ప్రోటోకాల్ లో భాగంగా భూమి దానం చేసిన యజమానులకు కూడా ఆహ్వానం అందించాలని ఎంపీడీవోకు ఆయన ఫిర్యాదు చేశారు.అందువల్ల పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ పై చర్యలు తీసుకోకపోతే తమ స్థలాన్ని తాము స్వాధీనం చేసుకుంటామని తెలిపారు. ప్రభుత్వానికి కూడా తాము ఇంతవరకు రాతపూర్వకంగా స్థలాన్ని రాసి ఇవ్వలేదని తెలిపారు.అవసరమైతే ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసి,ఈ విషయంపై కోర్టుకు వెళ్లి సంబంధిత అధికారులకు నోటీసులు అందజేస్తామని ఆయన తెలియజేశారు.

## మాపై ఆరోపణలు చేయడం ఇది కొత్త కాదు

**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**



మా పైన ఆరోపణలు చేయడం ఇది కొత్త కాదని గత కొన్నేళ్లగా ఈ విధమైనటువంటి ఆరోపణలు చేయడం ఆమె అలవాటుగా చేసుకున్నదని దివంగత మఠాధిపతి శ్రీశ్రీశ్రీ వీర భోగ వసంత వెంకటేశ్వర స్వామి మొదటి భార్య పెద్ద కుమారుడు నసం వెంకటాద్రి స్వామి మంగళవారం ఒక ప్రకటనలో ఆమె చేసిన నిరాహార ఆరోపణలు ఖండించారు .మఠాధిపతి నియామక అంశం మొదలు అయినప్పటి నుంచి ఈరోజు వరకు దాదాపు నాలుగేళ్లుగా మారుతి మహాలక్ష్మి గారు తరచూ వివాదాలు చేయడం అలవాటుగా మారిందని. ఈ విధంగా మాపై ఆరోపణ చేయటం ఇది కొత్త కాదు. గతంలో కూడా ఇలాంటి తీవ్రమైన అసత్యమైన ఆరోపణలు చేసి ఫిర్యాదు చేసి ఉన్నారు. అయితే ఆ ఫిర్యాదు పై విచారణ చేసి వారు చెప్పిన విషయాలు అవాస్తవమని రిపోర్టు కూడా ఇచ్చియున్నారన్నారు. మఠాధిపతి నియామక ఉత్తర్వులు అతి త్వరలో ధార్మిక పరిషత్ నుంచి అధికారికంగా వెలువడనున్నందున ఇప్పుడు మళ్లీ అదే అసత్య ఆరోపణలు చేయడం సమంజసం కాదు అని మేము ఎప్పుడూ అలా చేయలేదు అని శ్రీ నొస్సం వెంకటాద్రి స్వామి గారు మరియు వారి సోదరుడు దత్తాత్రేయ స్వామి గారు వారి బావ మరది టి పి ఎం ప్రసాద్ గారు ఖండించారు ఖండించినట్లు వారు తెలిపారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించిన అధికారులు

**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**



మండల కేంద్రంలోని పాతూరు గ్రామంలో గత కొద్ది నెలలుగా ఇటుకల ఓబులేసు ఇంటి సమీపము నుంచి క్రింది వైపు ఉన్న గ్రామస్తులకు కుళాయిల నుంచి త్రాగునీరు సక్రమంగా చేరకపోవడంతో తీవ్ర అవస్థలకు గురయ్యేవారు. సమస్యను చాలాసార్లు అధికారులకు,స్థానిక నాయకుల దృష్టికి కూడా గ్రామస్తులు తీసుకు వెళ్లడం జరిగింది.దీంతో స్పందించిన నాయకులు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పరిశీలించడ%శీ% జరిగింది.ఈ వీధి నందు గత కొన్ని నెలల క్రితం సిమెంటు రోడ్డు వేయడంతో భూమిలో ఉన్న ప్లాస్టిక్ పైపు అణిగిపోయి అవతలి వైపుకు నీరు పోకుండా ఆటంకం కలిగింది.ఇది గమనించిన స్థానిక పంచాయతీ సెక్రెటరీ వెంకటసుబ్బయ్య స్వయంగా దగ్గర ఉండి ఎక్కడైతే పైపు డ్యామేజ్ అయిందో ఆ పైపును తొలగించే ప్రయత్నం ముమ్మరంగా పనులు చేయడం జరుగుతుంది.డ్యామేజ్ అయిన పైపును తీసేసి క్రొత్త పైపు వేసినట్లయితే,అవతల వైపుకు నీరు ఫ్రీగా వెళ్లేందుకు ఆస్కారం ఉంటుంది.దీంతో పాతూరు గ్రామస్తులకు నీటి సమస్య తీరినట్లు అవుతుంది.

## బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగితే కఠిన చర్యలు తప్పవు : జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఉదయం న్యూస్**



రాజన్న సిరిసిల్ల జిల్లాలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం,మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి చర్యలపై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని,ప్రజాశాంతి భద్రత,రోడ్డు ప్రమాదాల నివారణకు విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే ప్రాంతాలపై నిఘా ఉంచడం జరిగిందని.ఇందులో భాగంగా గడిచిన సంవత్సర కాలంలో 3740 మ%శీ%దిపై పెట్టి కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే ప్రదేశాలపై సమాచారం సేకరిస్తున్నామని దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ముఖ్య%శీ%గా రాత్రి సమయాల్లో లైటింగ్ తక్కువగా ఉండే ప్రాంతాలను గుర్తించి మరింత సమర్ధవంతంగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని అన్నారు

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిని క్రమం తప్పకుండా గుర్తించడంతో పాటుగా పెట్రో కార్స్,బ్లూ కోల్ట్ పోలీస్ సిబ్బంది బహిరంగ ప్రాంతాలలో మద్యం సేవించే ప్రాంతాల్లో నిఘా కఠినతరం చేయడం జరుగుతుందన్నారు

మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమాన, జైలు తప్పదు

రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా పరిధిలో ప్రతి రోజు వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుదని,గడిచిన ఏడు నెలల్లో జిల్లా వ్యాప్తంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ 10980 మంది పట్టుబడ్డారని, వారికి జరిమానాలు విధించడం జరిగిందని,260 మందికి జైలు శిక్షలు విధించడం జరిగిందన్నారు మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణమైన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటుగా కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని ఆ యొక్క లైసెన్స్ రద్దుకు సంబంధిత రవాణా శాఖ అధికారులకు సిఫారసు చేయడం జరుగుతుందని, జిల్లాలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడంతో పాటుగా,మద్యం సేవించి పట్టుబడిన వారికి కౌన్సెలింగ్ నిర్వహిస్తూ ప్రజలలో అవగాహన కల్పిస్తున్నామన్నారు

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి:

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



ప్రజా పాలన ప్రభుత్వంలో మహిళా సాధికారత దిశగా అడుగులు.

18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళా మహిళ సంఘంలో సభ్యురాలుగా చేరాలి.

మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు చెక్కులు పంపిణీలో మంత్రి పొన్నం ప్రభాకర్.

మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి మహిళా సంఘాలకు 304 కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలు ప్రభుత్వం విడుదల చేసింది. హుస్నాబాద్ నియోజకవర్గానికి చెందిన 7 మండలాలకు హైదరాబాద్ లోని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారిక నివాస గృహంలో స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు చెక్కులు అందించారు. హుస్నాబాద్ లోని 7 మండలాల్లోని 5329 స్వయం సహాయక సంఘాలకు 5 కోట్ల 66 లక్షల 16 వేల రూపాయల వడ్డీ రుణాలు చెక్కులు పంపిణీ చేశారు. అందులో సిద్దిపేట జిల్లా పరిధిలోని హుస్నాబాద్, అక్కన్నపేట,కోహెడ మండలాలకు సంబంధించి 2165 మహిళా సంఘాలకు 2.49 కోట్ల రూపాయలు వడ్డీలేని చెక్కులను మహిళా సంఘాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ అందించారు. ఇందులో హుస్నాబాద్ మండలానికి సంబంధించి 445 మహిళా సంఘాలకు 46 లక్షల రూపాయలు కాగా, అక్కన పేట మండలానికి సంబంధించి 754 మహిళా సంఘాలకు 85 లక్షల రూపాయలు,కోహెడ మండలానికి సంబంధించి 964 మహిళా సంఘాలకు కోటి 18 లక్షల రూపాయల చెక్కులు అందించారు.అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 304 కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలు మహిళా సంఘాలకు విడుదల చేసిందని హుస్నాబాద్ నియోజకవర్గంలోనీ 7 మండలాలకు 5 కోట్ల 66 లక్షల 16 వేల రూపాయలు చెక్కులు ఇవ్వడం జరిగిందన్నారు. వడ్డీలేని రుణాలు పొందిన మహిళా సంఘాలకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో పరిశ్రమలకు లోన్ కావాలన్నా బ్యాంకర్లు మహిళా సంఘాలకు లోన్లు ఇవ్వడానికి ముందుకు రావడం శుభపరిణామం అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా

మహిళలు

అన్ని రంగాల్లో రాణించాలనీ ఆకాంక్షించారు. మహిళా సంఘాలకు ప్రభుత్వం ఎన్ని కోట్లు అయినా లోన్ ఇవ్వడానికి సిద్ధంగా ఉందన్నారు. మహిళా సంఘాలకు రుణాలకు సంబంధించి వడ్డీలు ప్రభుత్వమే చెల్లిస్తుందని పేర్కొన్నారు.18 సంవత్సరాల పైన మహిళలందరూ మహిళా సంఘాల్లో చేరి ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. మహిళలకు ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందనీ, ప్రజా పాలన ప్రభుత్వం ఆడబిడ్డలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.

## సిద్దిపేట నియోజక వర్గ స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమంలో

**పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు**

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



ఈ సందర్భంగా హరీష్ రావు గారు మాట్లాడుతూకెసిఆర్ ప్రతి బతుకమ్మకి 18ఏండ్లు నిండిన కోటి 30వేల మహిళలకు చీరెలు అందించారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎస్ హెచ్ జీ గ్రూప్ లో ఉన్న సుమారు 40లక్షల మందికి మాత్రమే చీరెలు ఇస్తున్నారు.సిద్దిపేట జిల్లాలో మూడు లక్షల 83వేల మంది మహిళలు ఉంటే లక్ష 99వేల మందికి మాత్రమే చీరెలు ఇస్తున్నారు.ఒక్క ఏడాది కి మాత్రమే చీరే ఇచ్చి సారే పెట్టిన అంటున్నారుఒక్క చీర ఇచ్చాను ఇగ సర్పంచ్ ఎన్నికల్లో ఆడోళ్ళంత ఓట్లు గుద్దుండ్రి అని రేవంత్ రెడ్డి అంటున్నాడు.రేవంత్ రెడ్డి ఇస్తానాన్న మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఇస్తానన్న నెలకు 2500 సంగతి ఏందీ,రెండేళ్లలో 60వేలు ఇచ్చి సారే పెట్టాలిరెండు చీరలు ఇస్తామని ఒకటే ఇచ్చిన నీకు మహిళలు ఎందుకు ఓటేయ్యాలి.పట్టణ ప్రాంతాల్లో చీరెలు లేవు వడ్డీలేని రుణాలు లేవు,పట్టణం లో ఎన్నికలు లేవు కాబట్టి చీరలు లేవు వడ్డీ లేని రుణాలు లేవు,మహిళ సంఘాలు 25వేల కోట్ల రుణాలు తీసుకుంటే 5వేల కోట్లకు మాత్రమే వడ్డీలేని రుణం వస్తుంది.కాంగ్రెస్ ప్రభుత్వం 20పైసలు ఇస్తూ 80పైసలు ఎగబడుతుంది మొత్తం డబ్బులకు వడ్డీలేని రుణాలు ఇవ్వాలి.గతం లో స్త్రీ నిది కింద రుణాలు ఇచ్చాము.. ఇప్పుడు స్త్రీ నిది వడ్డీ ఋణం ఇవ్వడం లేదు, స్త్రీ నిధికి కూడా వడ్డీలేని రుణాలు ఇవ్వాలనీ డిమాండ్ చేస్తున్న మీ పక్షాన అసెంబ్లీ లో కూడా మాట్లాడుతా. ఆశ పెట్టడం ఆయాస పెట్టడం మభ్య పెట్టడం మోసం చేయడం ఈ ముఖ్య మంత్రి కి అలవాటు గా మారింది.

## జనగాం నియోజకవర్గం నాల్గు మండలాల స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు పంపిణీ కార్యక్రమంలో

**పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. హైమావతి, జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



జనగాం నియోజకవర్గం సంబంధించి జిల్లాలోని చేర్యాల, మద్దూరు, దుల్మిట్ట, కొమురవెల్లి మండలాలకు గాను 1541 స్వయం సహాయక సంఘాలకు 1 కోటి 55 లక్షల వడ్డీలేని రుణాల పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ సుధీర్, మండల సమాఖ్య అధ్యక్షులు, పలు మార్కెట్ కమిటీ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.

జిల్లా వ్యాప్తంగా మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం చేస్తుంది. వెలుగు ప్రార్థన గీతంలో స్వర్గం అనేది ఎక్కడున్నా భూమిపైన దించుతాం అనే మాటను గుర్తు చేస్తూ సంకల్ప అనేది ఉంటే భగవంతుడు కూడా తోడుండి మనం చేసే పనికి ఎల్లపుడు ప్రోత్సహిస్తారని తెలిపారు.ప్రభుత్వ అందజేస్తున్న పథకాలను లబ్ది పొందుతూ అభివృద్ధి పథకంలో నడవాలని తెలిపారు. ఆకాశమే హద్దుగా ఎదగాలని తెలిపారు.

జిల్లాలో స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు డిసెంబర్ 2023 నుండి ఆగస్టు 2024 వరకు గల 28 కోట్ల 97 లక్షలు వడ్డీలేని రుణాలు పంపిణీ సెప్టెంబర్ 2024 నుండి సెప్టెంబర్ 20 25 వరకు 15 కోట్ల 59 లక్షల వడ్డీలేని రుణాల మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.

జిల్లాలో ఇందిరమ్మ చీరల పంపిణీ 199624 మహిళలకు చీరల పంపిణీ చేశాం.జిల్లాలో రేషన్ కార్డు సంబంధించి 26721 కొత్త రేషన్ కార్డులు 74386 సభ్యుల చేర్చడం జరిగిందని 446.32 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లు 11201 ఇండ్లకు 9090 ఇండ్లకు 129 కోట్ల 63 లక్షలు లబ్ధిదారులకు అకౌంట్ లో జమచేసాం.జిల్లాలో మహాలక్ష్మి 179791 గ్యాస్ కనెక్షన్ వారికి 22 కోట్ల 83 లక్షలు గ్యాస్ సబ్సిడీ అందజేశం.జిల్లాలో

గృహ జ్యోతి పథకం లో 200 యూనిట్లు ఉచిత విద్యుత్ గాను 206125 గృహాలకు 97కోట్ల 97 లక్షలు ప్రభుత్వం అందజేసింది.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలి:

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




బహుముఖ వ్యూహం అమలు పోలీస్ శాఖ నుంచి రక్షణ చర్యలు చేపడుతున్నాం. కరీంనగర్ సిపి గౌష్ ఆలం రోడ్ సేఫ్టీ కమిటీ మీటింగ్. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని, అవగాహనతోనే ప్రమాదాలకు అడ్డుకట్ట వేయొచ్చని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ కమిటీ మీటింగ్ నిర్వహించారు. ఇందులో పోలీస్ కమిషనర్ సిపి గౌష్ ఆలం పాల్గొన్నారు. ఈ సమావేశంలో నేషనల్ హైవే అథారిటీ అధికారులు, ఆర్ అండ్ బి, రవాణా శాఖ, ఆర్టీసీ పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. ఇందులో ప్రధానంగా రోడ్డు ప్రమాదాల నివారణ.. భద్రత చర్యలు అనే అంశంపై పూర్తిస్థాయిలో సమీక్ష నిర్వహించారు. పవర్ ప్రజెంటేషన్ ద్వారా రోడ్డు ప్రమాదాలు అధికంగా అవుతున్న ప్రాంతాలపై అవగాహన కల్పించారు. ప్రమాదాలను పూర్తిస్థాయిలో నియంత్రించేందుకు చేపట్టాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ సి పి చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారించేందుకు పోలీస్ మున్సిపల్ నేషనల్ హైవే ఆర్ అండ్ బి ఆర్ టి సి అధికారులంతా సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఇందులో ప్రజలు కూడా సహకరించాలన్నారు. వాహనదారులు ప్రజలు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు డిఫెన్సివ్ డ్రైవింగ్ తారకమంత్రమని, పరిసరాలను గమనిస్తూ డ్రైవింగ్ చేయడం వల్ల రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చన్నారు. రోడ్డు ప్రమాదాలు అత్యధికంగా జరుగుతున్న ప్రాంతాల్లో వాటి నియంత్రణకు భద్రత చర్యలు చేపడతామన్నారు. ఇందుకు అవసరమైన చోట ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ సంవత్సరం జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలనీ, అందుకు అవసరమైన పనులు చేపట్టేందుకు అనుమతిస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## క్రీడాకారులకు అన్ని విధాలుగా సహకరిస్తా : బుడ్డా రాజశేఖర్ రెడ్డి గారు



**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**

శ్రీశైలం నియోజకవర్గ క్రీడాకారులకు అన్ని విధాలుగా సహకరిస్తానని శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ.బుడ్డా రాజశేఖర్ రెడ్డి గారు తెలిపారు. ఈ సందర్భంగా ఆత్మకూర్ టీడీపీ కార్యాలయంలో ఖోఖో క్రీడల్లో రాష్ట్రస్తాయి లో వెళ్ళబోతున్న ఖోఖో బాలబాలికల జట్లకు అభినందనలు తెలిపారు. బుడ్డా రాజశేఖర్ రెడ్డి గారు మాట్లాడుతూ గత 10 రోజులుగా శిక్షణ తీసుకొనే క్రీడాకారులకు అన్ని విధాలుగా సహకరిస్తున్నామని రాష్ట్రం లో ఎక్కడ లేని విధంగా ఇండోర్ స్టేడియం లో ఫ్లడ్ లైట్ లు ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. శిక్షణ ఇచ్చే ఖోఖో శిక్షకులు మెహబూబ్ ను అభినందించారు. క్రీడాకారులకు జిల్లాస్తాయి నుంచి అంతర్జాతీయ స్తాయి లో పాల్గొనేలా చేసే అహర్నిశలు కష్టపడుతున్న ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా మరియు నిమ్మి.కృష్ణ యాదవ్ ను అభినందించారు.తమ తరపున స్టేడియం లో హాస్టల్ వసతి ఏర్పాటు చేశామని అలాగే ఒంగోలు గౌతమి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ.అంకయ్య చౌదరి బోజన వసతి ఏర్పాటు చెయ్యడం గర్వించదగ్గ విషయమన్నారు.ప్రతి ఒక్కరు చదువుతో పాటు క్రీడల్లో రాణించి దేశానికి మంచి పేరు తేవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ నిధుల కొరత రూ.15 కోట్లకు తగ్గిన డొనేషన్లు.!




**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

అసెంబ్లీ ఎన్నికలతోపాటు జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ఓటమి, పార్టీ అధినేత కేసిర్ ప్రజల్లోకి రాకపోవడం, కవిత ఆరోపణలు,బీజేపీ తో విలీన రూమర్లతో రాష్ట్రంలో బిఆర్ఎస్ ఇమేజ్ మసక బారిందని తెలుస్తోంది. దీంతో ఆ పార్టీకి విరాళాలు భారీగా తగ్గినట్టు వార్తలు వస్తున్నాయి. గత ఆర్థిక సంవత్సరంలో 580.52 కోట్లుగా ఉన్న డొనేషన్లు, ఈ ఏడాది రూ.15 కోట్లకు పడిపోయినట్టు సమాచారం. దీంతో బిఆర్ఎస్ నిధుల లేమితో ఇబ్బంది పడుతోందని టాక్.

## డిజిటల్ భద్రతపై సజ్జనార్ హెచ్చరిక: ఆన్‌లైన్ వలల్లో జాగ్రత్త!



**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

డిజిటల్ భద్రతపై సజ్జనార్ హెచ్చరిక ఆన్‌లైన్ వలల్లో జాగ్రత్త.

హైదరాబాద్ కమిషనర్ సజ్జనార్ డిజిటల్ భద్రతపై ప్రజలను అప్రమత్తం చేశారు. వ్యక్తిగత డేటా దుర్వినియోగం దేశవ్యాప్తంగా పెద్ద ముప్పుగా మారిందని, ఆన్‌లైన్‌లో ఉచిత కంటెంట్ పేరిట వచ్చే లింకులు సైబర్ నేరగాళ్ల వలలని ఆయన హెచ్చరించారు. తన ఎక్స్ అకౌంట్ ద్వారా వరుస పోస్టులు చేస్తూ, డబ్బు కంటే వ్యక్తిగత డేటాయే విలువైన ఆస్తి అని, అది దొంగిలించ బడితే తిరిగి పొందటం అసాధ్యమని స్పష్టం చేశారు.

# బేతంచర్ల పట్టణాన్ని నిరక్షరాస్యులు లేని పట్టణంగా తీర్చిదిద్దాలి: కమిషనర్



**బేతంచర్ల, ఉదయం న్యూస్:**

బేతంచర్ల పట్టణాన్ని నిరక్షరాస్యులు లేని పట్టణంగా తీర్చిదిద్దాలని బేతంచర్ల నగర పంచాయతీ కమిషనర్ హరి ప్రసాద్, నంద్యాల జిల్లా నోడల్ అధికారి భాస్కర్ రెడ్డి అన్నారు. బేతంచర్ల పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయంలో మంగళవారం నాడు వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బేతంచర్ల పట్టణంలోని నిరక్షరాశులయిన పనులు చేసుకుంటున్నా వారిని, పొదుపు మహిళలను గుర్తించి సాయంత్రం వేళలో ఒక గంట పాటు చదువు చెప్పడం ద్వారా వారు అక్షర జ్ఞానం సంపాదించుకుంటారని తద్వారా బేతంచర్ల పట్టణము నిరక్షరాస్యులు లేని పట్టణంగా రూపుదిద్దుకుంటుందని వారూ ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఫయాజ్, మెప్మా టి.ఎం.సి సూర్యనారాయణ, డీఈవో సువర్ణ, సిఆర్పిలు, పొదుపు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై దాన్యం కుప్పలు వాహనదారుల కుటుంబాల్లో కన్నీరుగా మారొద్దు జిల్లా ఎస్పీసునిత రెడ్డి, ఐపీఎస్.,

**ఉదయం న్యూస్ వనపర్తి.**



అమాయక ప్రజల ప్రాణాలు రోడ్లపై కుప్పలవద్ద ఆగిపోవద్దు. ధాన్యం ఆరబెట్టడానికి ప్రత్యామ్నాయ ప్రదేశాలు వాడండి ప్రమాదాల నివారణలో రైతులే మొదటి భాగస్వాములు.రోడ్లపై ధాన్యాన్ని పోసి కళ్ళాలుగా మార్చడం వాహనదారుల ప్రాణాలకు నేరుగా ప్రమాదమవుతుంది. రాత్రివేళల్లో ధాన్యం కుప్పలు గుర్తుపట్టలేక, తీవ్రమైన ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్లపై ధాన్యం పోయకుండా, ప్రత్యామ్నాయ ప్రదేశాల్లో ఆరబెట్టాలని రైతులు బాధ్యతతో వ్యవహరించాలి. ప్రజల ప్రాణాలు కాపాడడం అందరి బాధ్యతని జిల్లా ఎస్పీ శ్రీమతి, సునీత రెడ్డి, ఐపీఎస్., అన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... రోడ్లపై ధాన్యం ఆరబెట్టడం కేవలం నిర్లక్ష్యం కాదు అది ప్రాణాంతకం రాత్రివేళల్లో స్పష్టంగా కనిపించక, వాహనాలు ధాన్య కుప్పలకు ఢీకొని ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు మనందరినీ కలచివేస్తున్నాయి. రోడ్లపై ధాన్యం పోసి కల్లాలుగా మార్చడం వల్ల వాహనదారులు రాత్రి సమయాలలో గమనించక ప్రమాదాలు జరిగి చనిపోతున్నారు. రైతులు బావుల దగ్గర ఇండ్ల వద్ద లేదా సొంత పొలాల్లో ఇతర ప్రదేశాలలో ధాన్యం పోయడానికి ప్రత్యేకంగా కళ్ళాలను ఏర్పాటు చేసుకోవాలని నిర్లక్ష్యంగా రోడ్లపై ధాన్యం పోసి వాహన దారులకు ఇబ్బంది కలిగించి అమాయక ప్రజల ప్రాణాలు పోవడానికి కారణం కావొద్దని రైతులను కోరారు. రోడ్లపై ధాన్యం పోసి రాత్రి సమయంలో నల్ల కవర్ కప్పి చుట్టూ రాళ్లు పెట్టడం వల్ల అది గమనించని వాహనదారులు వాటిని ఢీకొని చనిపోవడం జరుగుతుంది. రోడ్లపై ధాన్యం పోయవద్దని పోలీసు అధికారులు సిబ్బంది గ్రామాలలో రైతులకు విధిగా అవగాహన కల్పించాలని సూచించారు. ఎవరైనా ధాన్యాన్ని రోడ్లపై నిర్లక్ష్యంగా పోస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అందుకు రైతులు ప్రజలు సహకరించాలని ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.

## కృష్ణవేణి డిగ్రీ కాలేజీలో వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

**టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే చదలవాడ**

**నరసరావుపేట, ఉదయం న్యూస్, నవంబర్ 25 :**




నరసరావుపేటలోని చిలకలూరిపేట రోడ్డులో ఉన్న కృష్ణవేణి డిగ్రీ కాలేజీలో మంగళవారం ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఇంటర్ కాలేజియేట్ వాలీబాల్ (పురుషులు) టోర్నమెంట్-2025 కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. ఆయన టోర్నీని ప్రారంభించి, ఆటగాళ్లను ఉత్సాహపరిచారు. విద్యార్థులలో క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించడం, శారీరక దృఢత్వం సాధించడం ఈ విధమైన కార్యక్రమాల ద్వారానే సాధ్యమని ఆయన అన్నారు.ఈ టోర్నమెంట్లో ఆచార్య నాగార్జున యూనివర్సిటీకి అనుబంధంగా ఉన్న వివిధ కాలేజీల నుంచి పలు జట్లు పాల్గొన్నాయి. కాలేజీ అధ్యక్షులు, ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# రాళ్ళతో కొట్టి చంపడానికి అనుమతి ఇవ్వండి .

**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**

సోషల్ మీడియా వేదికగా నా వ్యక్తిత్వం హననం చేసే రీతిలో అమానవీయంగా దివంగత మఠాధిపతి కుమారులు వెంకటాద్రి స్వామి, దత్తాత్రేయ స్వామి, దివంగత మేనేజర్ పర్ల కొండ పెంచలయ్య పెద్ద కుమారుడు పి పి ఎన్ ప్రసాద్ ల నాయకత్వంలో, దివంగత మఠాధిపతి శ్రీశ్రీశ్రీ వీర భోగ వసంత వెంకటేశ్వర స్వామి మొదటి భార్య కుమారుడు వెంకటాద్రి స్వామి మేనమామ పర్లకొండ చంద్రశేఖర్, సన్నబోయిన శ్రీనివాస్, పొన్నేకంటి శ్రీనివాస చారి లు అమానవీయంగా రాక్షసంగా జుగుప్సాకర రీతిలో, ఆటవికంగా అసభ్య ప్రచారం చేయగా, వారి గురించి గతంలో కడప జిల్లా జిల్లా పోలీసు సర్వోన్నతాధికారి గారికి పిర్యాదు చేసానని, అయినను చర్యలు లేవని మంగళవారం ఒక పత్రికా ప్రకటనలో దివంగత మఠాధిపతి శ్రీశ్రీశ్రీ వీర భోగ వసంత వెంకటేశ్వర స్వామి సతీమణి మారుతీ మహాలక్ష్మి తెలిపారు.గత నాలుగేళ్లుగా సోషల్ మీడియా ద్వారా అసభ్య ప్రచారాలు చేయడంతో విసిగి వేసారి 2024 మార్చిలో పోలీసు జిల్లా సర్వోన్నతాధికారి గారికి పిర్యాదు చేయడం జరిగినదనీ, కనీస చర్యలు లేకపోవడంతో కలెక్టర్, డి ఐ జి, అడిషనల్ డి ఐ జి, రాష్ట్ర డిజిపి లకు పంపగా ఏ చర్యలు తీసుకోలేదని అవిడ చెప్పారు.2024 నవంబర్ 8 , 9 న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు అదేవిధంగా హెూమ్ మంత్రి అనిత గారు, మహిళల మీద జరిగే దాడులను ఎలాంటి పరిస్థితిలో కూడా ఉపేక్షించేది లేదని చెప్పిన వార్త ఓ దినపత్రికలో చదివి స్పూర్తి పొంది 11.11.2024 న హెూం మంత్రి శ్రీమతి వంగలపూడి అనిత గారికి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి పిర్యాదు చేయగా, వారు జిల్లా పోలీసు సర్వోన్నతాధికారి ఆఫీసుకి పంపారనీ, అయినను కనీస చర్యలు లేవని అన్నారు.కనీస చర్యలు లేకపోవడంతో 11.11.2025న ప్రత్యర్థి వర్గాల వారు మరలా అదే రీతిలో ప్రచారం చేసారని, ఈ అంశాన్ని కడప జిల్లా పోలీసు సర్వోన్నతాధికారికి 13.11.2025 న పిర్యాదు చేసామని, నిందితుల మీద గత నాలుగేళ్లుగా ఏ చర్యలు తీసుకోకపోవడం వలన, ఈ మానసిక వేదన కన్నా ఒక రోజు చావడం మేలని , నిందితులకు ఒకే సారి నన్ను రాళ్ళతో కొట్టి చంపేయడానికి అనుమతిచ్చి, కొట్టే వారికి తగు భద్రతా ఏర్పాటు చేయాలని హెూమ్ మంత్రి వంగలపూడి అనిత గారికి, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కుమార్ గారికి, మంత్రి లోకేష్ గారికి, గవర్నర్ గారికి విన్నపం చేసి, సమాచారం గౌరవ హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తిగారికి తెలియ చేసినటుల గురుపత్ని గారు చెప్పారు.

## గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ధ్యేయం.వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి.

**ఉదయం న్యూస్ వనపర్తి**



తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాలన్నింటిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ ముందుకెళు ్తందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు సోమవారం పెద్దమందడి మండలం చీకరుచెట్టు తండా గ్రామపంచాయతీలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో గ్రామ పంచాయతీ కార్యాలయాలు ఏర్పాటు చేయడంతో గ్రామ పాలన నిరాటంకంగా కొనసాగుతుందని గ్రామాల అభివృద్ధి దేశాభివృద్ధి కి నాందిగా ఉంటాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.గత పదేళ్ల %దీ=ూ% పాలనలో గ్రామాలు నిర్వీర్యం అయిపోయాయని ఆయన అన్నారు.నేడు ఇందిరమ్మ రాజ్యంలో గ్రామ గ్రామీణ అభివృద్ధి పనులు నిరాకంగా కొనసాగుతున్నాయి అన్నారు.కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ రాధాకృష్ణ, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, రమేష్ గౌడ్, ఎంపీడీవో, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముక్కెళ్ల గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండల పరిధిలోని గల ముక్కెళ్ల గ్రామం నందు పత్తికొండ శాసనసభ్యులు శ్రీ కెఈ శ్యాం కుమార్ ఆదేశాల మేరకు రైతన్న మీకోసం కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారులు,తెలుగుదేశం పార్టీ నాయకులు మంగళవారం రోజున నిర్వహించారు.ముక్కెళ్ల గ్రామంలో గ్రామపంచాయతీ సలహాదారులు ముక్కెళ్ల రామచంద్ర, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తిరుపాల్ నాయుడు పాల్గొని రైతుల ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అందిస్తున్న అన్నదాత సుఖీభవ పథకం గురించి వివరించారు. అదేవిధంగా పంటలు ఏ విధంగా పండించాలి,పంటలు పండించడానికి ఖర్చు తగ్గించడానికి రైతాంగం ఎలాంటి ఇబ్బందులు పడకుండా రైతాంగం ఎలాంటి ఇబ్బందులు పడకుండా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి విధివిధానాలను పంటలు మార్పిడి గురించి వ్యవసాయ అధికారులు,టిడిపి నాయకులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగు రైతు తాలూకా అధికార ప్రతినిధి కొత్తూరు చక్రపాణి, అధికారులు పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులు,విఏఏ నాగార్జున, అగ్రికల్చర్ ఎంపీఈఓ సోమేశ్వరి, వెటర్నరీ ఎల్ఎస్ఏ శంకరయ్య మారెళ్ళ గ్రామం కమిటీ అధ్యక్షులు మొగ్రి బలరాముడు,ముక్కెళ్ల గ్రామ కమిటీ అధ్యక్షులు కుసునేని మునెప్ప, బూతు కన్వీనర్లు జీ రంగస్వామి,గిరి, హరి,దశరథ రామయ్య,ముక్కెళ్ల గ్రామ నాయకులు,మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అహెూబిలం రోడ్డు ఆళ్లగడ్డ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

**ఉదయం న్యూస్ అహెూబిలం**



ఈరోజు అహెూబిలం రోడ్డు ఆళ్లగడ్డ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి కె. సత్యనారాయణ సార్ కోవెలకుంట్ల , ఆళ్లగడ్డ సబ్ యూనిట్ పరిధిలోని MPHA(M) సీజనల్ వ్యాధుల పైన డెంగు మలేరియా మెదుడువాపు చికెన్ గున్న బోధకాలు వ్యాధుల గురించి రివ్యూ జరగడం జరిగినది. మరియు దోమల ద్వారా వచ్చే వ్యాధుల పైన తీసుకోవాల్సిన జాగ్రత్తలు నివారణ చర్యలు గురించి తెలియజేయడం జరిగినది. ప్రతి గ్రామాన్ని సందర్శించి జ్వరం వచ్చిన కేసులకు రక్త పూతలు మరియు %=ఊ% కిట్ల ద్వారా పరీక్ష చేయించి చికిత్స అందించవలసిందిగా తెలియజేయడమైనది. మరియు ల్యాబ్ ను పరీక్షించి రికార్డులను రిపోర్టును పరిశీలించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ సబ్ యూనిట్ అధికారి వై. శివచంద్రారెడ్డి మరియు మరియు కోవెలకుంట్ల సబ్ యూనిట్ అధికారి వి.విశ్వనాథ్ అర్బన్ వైద్యాధికారి నరసింహా గారు పాల్గొన్నారు.

# "తవ్వా"కుసముచితస్థానం

... ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి



**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**

ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం పూర్వ సభ్యులు, రాయలసీమ కథా సాహిత్య పరిశోధకులు, జీవిత చరిత్రల రచనాదురంధరుడు డాక్టర్ తవ్వా వెంకటయ్య చేసిన సేవలను గుర్తించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించడం హర్షనీయమని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు.

సోమవారం సాయంత్రం వైయస్సార్ కడపజిల్లా రచనల సంఘం ఆధ్వర్యంలో తవ్వాను ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ మొదటినుండి డా.తవ్వా వెంకటయ్య వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చేస్తున్న కృషి ప్రశంసనీయమని,అప్పట్లో తన ప్రతిభను గుర్తించి ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం రాష్ట్ర సభ్యులుగా నియమించారని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓటమి తర్వాత తన పదవీకాలం ఇంకా ముగియకుండానే పార్టీ కోసం నైతిక బాధ్యత వహించి తన పదవికి రాజీనామా చేశారని, దీనివల్ల తవ్వాకు పార్టీ పట్ల ఉన్న చిత్తశుద్ధి అవగతం అవుతుందన్నారు. తవ్వా వెంకటయ్య , వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి జీవిత చరిత్రను రాసి తన సొంత ఖర్చులతో ముద్రించారని, అలాగే వైయస్ అవినాష్ రెడ్డి గారి పై పాట రాసి రికార్డు చేశారన్నారు.

ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పూర్వ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు, కడప పార్లమెంటు సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి గారు, మైదుకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు శెట్టిపల్లి రఘురామిరెడ్డి గార్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ డాక్టర్ తవ్వా వెంకటయ్య తెలుగు సాహిత్య రంగంలో ముఖ్యంగా కథా సాహిత్యానికి చేసిన పరిశోధన చాలా విలువైందన్నారు. 1918 నుంచే రాయలసీమలో కథలు ఉన్నాయని చెప్పి ఆధారాలతో సహా నిరూపించారని, అంతకు ముందు 1940 ముందు కథలు లేవనే వాదాన్ని తిరగరాశారని, ఇది ఆయన పరిశోధన పటిమకు నిదర్శనం అన్నారు,

రచయితల సంఘం కార్యవర్గ సభ్యులు మధుర కవి డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి ప్రసంగిస్తూ తెలుగు సాహిత్య రంగంలోనే కాక, రాజకీయ రంగంలో కూడా తన ప్రతిభను నిరూపించుకోవడం అభినందనీయని, ఆయనకు రాష్ట్రస్థాయిలో సాంస్కృతిక విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఇవ్వడం సమంజసం అన్నారు.

ఈ సందర్భంగా తన్వా వెంకటయ్య మాట్లాడుతూ తన శ్రమను గుర్తించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక విభాగంలో ప్రధాన కార్యదర్శిగా నియమించిన జగన్మోహన్ రెడ్డి గారికి , కడప పార్లమెంటు సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి గారికి , మైదుకూరు మాజీ శాసనసభ్యులు శ్రీ శెట్టిపల్లి రఘురామిరెడ్డిగారికి, వైయస్సార్ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో పార్టీ కోసం పరిశ్రమించి ఆట,పాట, మాట ద్వారా పార్టీ ప్రతిష్టను ప్రజలలో పెంచుతానన్నారు. ఈ కార్యక్రమంలో మూగల రాజేష్, మేడిగ ఆల్ ఫ్రైడ్ , ఓబులేసు , పలువురు సాహిత్య మిత్రులు పాల్గొన్నారు.

## బాడుగుల చెరువు లో గల "డంపింగ్ యార్డ్ మార్చుటకు ఆదేశాలు జారీ చేయనైనది!

**కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్**

కోహెడ గ్రామంలో సర్వేనెంబర్ 768 బాడుగుల చెరువు ప్రదేశములో గల డంపింగ్ యార్డును.కోహెడ గ్రామ ప్రజల మరియు మత్స్యకారుల విజ్ఞప్తి మేరకు. మంత్రి పొన్నం ప్రభాకర్ కలెక్టర్ దృష్టికి. తీసుకొని వెళ్ళగా సానుకూలంగా స్పందించి అట్టి డంపింగ్ యార్డ్ ను తక్షణమే, సర్వేనెంబర్ 998 నందు మార్చుటకు, ఆదేశములు జారీ చేసినారు. ఇట్టి డంపింగ్ యార్డు ను తక్షణమే మార్పు చేయడము జరుగుతుంది. డంపింగ్ యార్డు తరలింపుతో స్థానిక ప్రజల తో పాటు, చేపల వృత్తి పై ఆధారపడే మత్యకారుల కుటుంబాల సమస్యలు తొలగనున్నాయి తహసీల్దార్ కోహెడ తెలిపారు.

## ఎమ్మెల్యే శ్యాంబాబు ఆధ్వర్యంలో కన్నుల పండుగగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**పత్తికొండ నూర్ (ఉదయం న్యూస్)**

స్వామియే శరణం అయ్యప్ప హరి హరి వాసనే శరణం అయ్యప్ప%ొ% అంటూ వేలాదిమంది అయ్యప్ప మాలధారుల ఘోషతో మంగళవారం టిడిపి కార్యాలయం ప్రాంతం ఆధ్యాత్మిక కాంతుల్లో మునిగిపోయింది. పత్తికొండ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం భక్తులను అద్భుతమైన భక్తి ఆనుభూతికి చేరువ చేసింది.కార్యక్రమం కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాన్ని కాశీ-శబరిమలై దేవాలయాల శైలిలో కనువిందుగా తీర్చిదిద్దారు. రంగురంగుల పుష్పాల అలంకరణలు, దీపాలతో ప్రకాశించే మంటపం, దేవతా మూర్తుల ఉత్సవ విగ్రహాలుఈన్నీ కలసి ప్రాంగణం మొత్తం దివ్యానుభూతిని పాలు పంచాయి.భక్తుల రాకతో ప్రాంతం పురమాయమైనట్లు, ఉత్సవ వాతావరణం గురు స్వాములు ఆధ్వర్యంలో సంప్రదాయ పద్ధతిలో పూజలను నిర్వహించటం అయ్యప్ప స్వామి విగ్రహానికి పాలాభిషేకం,నెయ్యాభిషేకంశాస్త్రోక్తంగా నిర్వహించిన పదునెట్టంబడి పూజలు అనంతరం పదునెట్టంబడిపై దీపాల ప్రదీపణం ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు ఆధ్యాత్మిక ఆనందంలో తేలిపోయారు.ఈ మహా పడిపూజ కార్యక్రమానికి వేలాదిమంది వేలాదిమందిభక్తులు హాజరయ్యారు. కుటుంబాలతో, మాలలతో, పేటతుల్లితో పెద్ద సంఖ్యలో వచ్చిన అయ్యప్ప స్వాములు కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో సాగించారు.

## మదనపురం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి.




**ఉదయం న్యూస్ వనపర్తి**

(GMR) ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ...తెలంగాణ ఆడబిడ్డలకు ప్రభుత్వం తరఫున సారీ పెట్టి గౌరవించాలని ఉద్దేశంతో కోటి మంది ఆడబిడ్డలకు కోటి చీరలు పంపిణీ చేస్తున్నామన్నారు, స్వయం సహాయక సంఘాల మహిళలతో పాటు తెల్ల రేషన్ కార్డు ఉన్న 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు చీర ఇస్తున్నామని తెలియజేశారు.మహిళల అభ్యున్నతే లక్ష్యంగా పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే కుటుంబాలతో పాటుగా, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్నదే ప్రభుత్వం లక్ష్యమన్నారు.మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ, వారి పేరు మీదనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, ప్రతి మహిళ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ స్ఫూర్తితో ఉక్కు మహిళగా ఎదగాలని కోరారు. ఇందిరమ్మ స్ఫూర్తితో తెలంగాణ ప్రభుత్వం ముందుకెళ్తోందని, మహిళలు పెట్రోల్ బంకులు నిర్వహించుకొనేలా ప్రోత్సహించామన్నారు. ఆర్టీసీలో వెయ్యి బస్సులను మహిళలకు యజమానులను చేశామన్నారు, వడ్డీలేని రుణాలు, సోలార్ యూనిట్లు, పెట్రోల్ పంప్ ల నిర్వహణ, మధ్యాహ్న భోజన పథకం, ఇందిరమ్మ క్యాంటీన్ల నిర్వహణ లాంటి కార్యక్రమాలను మహిళా సంఘాలకే అప్పగించామన్నారు.మహిళ సంఘాల మాదిరిగానే 15 నుండి 18 ఏళ్ల కిశోర బాలికల కోసం అదేవిధంగా 60 ఏళ్ల పైబడ్డ వారికోసం ప్రత్యేకంగా సంఘాలు ఏర్పాటు చేసి, వారిని ఆదుకునే ఆలోచన ప్రభుత్వం చేస్తుందని తెలిపారు.తదనంతరం ఆశ వర్కర్లకు యూనిఫామ్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



## ఘనంగా పద్మావతి అమ్మవారి పంచమ తీర్థం...



**తిరుపతి, నవంబర్ 25, ఉదయం న్యూస్ ప్రతినిధి**

శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలలో భాగంగా నేడు నిర్వహించిన పంచమి తీర్థం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్. టీటీడీ చైర్మన్ విఆర్ నాయుడు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేయాలి

**కరపత్రాలను ఆవిష్కరించిన పలు ప్రజాసంఘాలు**

**నరసరావుపేట, ఉదయం న్యూస్, నవంబర్ 25 :**



రైతులు కార్మికులు వ్యవసాయ కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం రేపు ఉదయం 10 గంటలకు నరసరావుపేట మార్కెట్ యార్డ్ వద్ద నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు కార్మిక కర్షక ఐక్యతా బైక్ ర్యాలీ జయప్రదం చేయాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మునిసిపల్ బంగ్లాలో కరపత్రాల ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా పిడియం రాష్ట్ర నాయకులు వై వెంకటేశ్వరరావు, ఎం సి పి ఐ (యు) జిల్లా కార్యదర్శి షేక్ మొహిద్దీన్ భాష లు మాట్లాడుతూ, చారిత్రాత్మక రైతాంగ పోరాటం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఇప్పటికీ నెరవేర్చకుండా రైతాంగానికి నష్ట దాకా ఏమైనా మూడు రైతు చట్టాలను విద్యుత్ సవరణ బిల్లును దొడ్డిదారిన అమల్లోకి చేయడాన్ని మరియు కార్మిక వర్గాన్ని యజమానులు పెట్టుబడిదారుల కు బానిసలు చేసే విధంగా తీసుకువచ్చిన లేబర్ కోడ్లను రద్దు చేయాలని గత నాలుగు సంవత్సరములుగా ఆందోళన చేస్తున్న పట్టించుకోకుండా కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పూనుకోవడం దుర్మార్గమని కార్మిక రైతాంగానికి నష్టదాయకమైన విధానాలు అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా రేపు అనగా బుధవారం ఉదయం 10 గంటలకు నరసరావుపేట మార్కెట్ యార్డ్ వద్ద నుండి కలెక్టర్ కార్యాలయం వద్దకు కార్మిక కర్షక బైకు ర్యాలీ జరుగుతుందని ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో కార్మికులు రైతులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ సిలార్ మసూద్, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు గోదా జాన్ పాల్, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు కోటా నాయక్, శ్రీను నాయక్, పిడియం నాయకులు రామకృష్ణ, నల్లపాటి రామారావు, సికినం చిన్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ప్రసన్నకుమార్, ప్రజా కళా మండలి రాష్ట్ర నాయకురాలు రాణి తదితరులు పాల్గొన్నారు.

## అరకులోయ మంచినీటి సమస్య ఇబ్బంది పడుతున్న మహిళలు

**అరకులోయ ఉదయం న్యూస్/**



ఆంధ్ర ఊటీ ప్రముఖ పర్యాటక కేంద్రమైన అరకులోయలో గత వారం రోజులుగా త్రాగు నీరు లేక అరకులోయ ప్రజలు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారని తక్షణమే మంచినీటి సరఫరా చేయాలని ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో సరభగుడ హౌసింగ్ కాలనీ నీటి కుళాయి వద్ద నిరసన తెలిపారు సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి అరకులోయ పట్టణంలో నీరు అందించాలని డిమాండ్ చేశారు.

ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ ప్రముఖ పర్యాటక కేంద్రమైన అరకులోయలో గత వారం రోజుల నుండి మంచినీటి సరఫరా లేక ప్రజలు తీవ్ర అవస్థలకు గురవుతున్నారని తక్షణమే ఆర్డబ్ల్యూఎస్ శాఖ మరియు పంచాయతీ అధికారులు స్పందించి అరకు వేలి మండల కేంద్రంలో సి కాలనీ,బి కాలనీ, పోస్ట్ ఆఫీస్ కాలనీ, శరభ గూడ హౌసింగ్ కాలనీ, రెంటల్ హౌసింగ్ కాలనీ, ప్రభుత్వ ఆసుపత్రి కాలనీ, శరభగుడ, ఆదివాసి కాలనీ, కొండవీధి,అరకులోయ టౌన్ పరిధిలో సుమారు పదివేల మంది జనాభా కలిగి ఉన్నారని గత వారం రోజుల నుండి మంచినీటి సరఫరా లేక ఆర్డబ్ల్యూఎస్ శాఖ మరియు పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం వల్ల నీటి సరఫరా నిలిచిపోయిందని మంచినీటి నిర్వహణ మరమత్తు పేరుతో లక్షలాది రూపాయలు ఖర్చు పెడుతున్న అరకులోయ రక్షిత మంచినీటి పథకం శాశ్వత పరిష్కారం జరగడంలేదని తక్షణమే సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి సమస్య పరిష్కారం చేయకపోతే ప్రజలతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో శర్భగుడ హౌసింగ్ కాలనీ మహిళలు పూర్ణిమ వరహాలమ్మ కాసులమ్మ లక్ష్మి శాంతి బుజ్జి డొమిని సర్భగూడ హౌసింగ్ కాలనీ యూత్ శ్రీను కుమార్ జనార్దన్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గోవింద పల్లెలో" రైతన్న మీకోసం" వారోత్సవాలు...



**ఉదయం న్యూస్ శిరివెళ్ల**

కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో రైతుల అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి సాధించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు మండలంలోని గోవింద పల్లె గ్రామంలో రైతన్న మీకోసం వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు.గోవింద పల్లె గ్రామంలో టిడిపి నాయకులు వ్యవసాయ అధికారులు రైతన్న మీకోసం కార్యక్రమాన్ని చేపట్టారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకంలో భాగంగా అన్నదాత సుఖీభవ అన్నదాత మీకోసం కార్యక్రమంలో రైతులకు వివరించి, కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, సహాయ వ్యవసాయ శాఖ సంచలాకులు విజయ శేఖర్, మండల వ్యవసాయ అధికారి సుధాకర్ ,ఎంపీడీవో నాగమల్లేశ్వరప్ప ,తాసిల్దార్ జయశ్రీ ,పశువైద్య శాఖ డాక్టర్ దస్తగిరి , సిరివెళ్ల సహకార సంఘం చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మిరెడ్డి ,తదితరులు, పాల్గొన్నారు.

## ప్రోటోకాల్ మరచిన పంచాయతీ కార్యదర్శి పై ఎంపీడీవోకు స్థల దాత ఫిర్యాదు

**తుగ్గలి:ఉదయం న్యూస్**



మండల కేంద్రమైన తుగ్గలి గ్రామపంచాయతీ కార్యదర్శి రామకృష్ణ పై నూతన గ్రామ సచివాలయ భవనం స్థల దాత డాక్టర్ సీతారామ శర్మ కుమారుడు రవి శర్మ మంగళవారం ఎంపీడీవో విశ్వమోహనకు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా సచివాలయ భవనం స్థల దాత డాక్టర్ సీతారామ శర్మ కుమారుడు రవి శర్మ మాట్లాడుతూ సర్వే నంబర్ 760 నందు తమ గ్రామానికి మంజూరైన సచివాలయ భవనం నిర్మాణ కోసం స్థలం కావలెను అని ప్రభుత్వ అధికారులు అడుగగా వెంటనే లక్షల విలువ చేసే 25 సెట్ల స్థలాన్ని ఇవ్వడం జరిగిందన్నారు.అయితే తమ స్థలం నందు నిర్మించిన సచివాలయ భవనం ప్రారంభోత్సవం చేసే కార్యక్రమానికి గ్రామపంచాయతీ కార్యదర్శి రామకృష్ణ మమ్ములను ఆహ్వానించలేదని, ప్రోటోకాల్ లో భాగంగా భూమి దానం చేసిన యజమానులకు కూడా ఆహ్వానం అందించాలని ఎంపీడీవోకు ఆయన ఫిర్యాదు చేశారు.అందువల్ల పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ పై చర్యలు తీసుకోకపోతే తమ స్థలాన్ని తాము స్వాధీనం చేసుకుంటామని తెలిపారు. ప్రభుత్వానికి కూడా తాము ఇంతవరకు రాతపూర్వకంగా స్థలాన్ని రాసి ఇవ్వలేదని తెలిపారు.అవసరమైతే ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు .

# కూటమి ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రఅభివృద్ధి

**రాయచోటి, నవంబర్ 25: (ఉదయం ప్రతినిధి)**



కూటమి ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం మండలంలోని బోరెడ్డిగారిపల్లి గ్రామంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు అధికారుల నుంచి వినతిపత్రాలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి తక్షణమే పలువురు అధికారులను ఆదేశించారు.పలు సమస్యలకు ప్రత్యక్షంగా పరిష్కారాన్ని అందించిన మంత్రి గారు ప్రజల్లో విశేష విశ్వాసాన్ని నెలకొల్పారు. ప్రజలకు దగ్గరగా ఉంటూ పరిష్కారమే ప్రధానంగా...ప్రతి సమస్యకు తక్షణ స్పందన, పరిష్కారమే లక్ష్యం చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మంత్రిగారికి పలువురు నాయకులు దుశలవలతో పుష్పగుచాలతో ఘనంగా సన్మానించారు.అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలం పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రివర్యులు లబ్ధిదారులకు ఇచ్చిన హామీలు నెరవేరాయి.ఈనెల 12న ముఖ్యమంత్రివర్యులు అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలం దేవగుడి గ్రామానికి విచ్చేసిన విషయం తెలిసిందే. ఆ పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రివర్యులు మాలేపాటి హేమలత, మాలేపాటి ఈశ్వర, ముంతాజ్ బేగం లకు.వారి బంగారు రుణాలను మాఫీ చేసే విధంగా చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రివర్యులు.జిల్లా కలెక్టర్ ను చర్యలు చేపట్టాలని ఆదేశించగా వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ ఈ ముగ్గురి లబ్ధిదారులకు మొత్తం 06 లక్షల 70 వేల రూపాయల నగదును డిఎంఎఫ్ సి ఎస్ ఆర్ ఫండ్ నుంచి లబ్ధిదారులకు అందే విధంగా చర్యలు తీసుకున్నారు. మాలేపాటి హేమలత కు 75,000 రూపాయల బంగారు రుణమాఫీ మాలేపాటి ఈశ్వర కు 1,26,000 రూపాయల రుణమాఫీ, ముంతాజ్ బేగం కు 4,69,000 రూపాయల రుణమాఫీ చేస్తూ నగదు చెక్కులను సంబంధిత బ్యాంకు వారికి అందే విధంగా చర్యలు చేపట్టారు. రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రివర్యులు మండపల్లి రాంప్రసాద్ రెడ్డి మంగళవారం ఉదయం ఈ చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా రుణమాఫీ పొందిన లబ్ధిదారులు మాట్లాడుతూతమ బంగారు రుణాలను రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రివర్యులకు మంత్రివర్యులు రాంప్రసాద్ రెడ్డికి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం చేసిన మేలు ఎప్పటికీ మర్చిపోమని జీవితాంతం రుణపడి ఉంటామని వారు పేర్కొన్నారు.పట్టణంలోనే మండల మహిళా సమైక్య ఆఫీస్ నందు శక్తి సాధన పథకం కింద పట్టణంలోనే పేద మహిళలకు ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న మహిళలందరినీ శక్తిసాధన పథకం కింద ప్రతి ఒక్కరిని లక్ష అధికారులు చేసి తీరుతామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో మండల అధికారులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..ఈ కార్యక్రమానికి వచ్చిన మంత్రివర్యులకు అధికారులు దుశాలవ పుష్పగుచ్ఛంలతో ఘన స్వాగతం పలికారు.మహిళలకు చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి

## తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

**సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు,రంగరాజు.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు,రంగరాజు లు తుగ్గలి ఎంపీడీవోకు వారు వినతిపత్రాన్ని అందజేశారు. మంగళవారం రోజున తుగ్గలి లో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఖరీఫ్ లో అతివృష్టి,అనావృష్టి వల్ల తుగ్గలి మండల వ్యాప్తంగా వివిధ పంటలు సాగుచేసిన రైతంగం పూర్తిగా నష్టపోవడం జరిగిందని,ఈ రైతన్న ఆదుకునేందుకు తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని కోరుతూ సిపిఎం నాయకులు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో విశ్వమోహన్ కి వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కన్వీనర్ శ్రీరాములు మాట్లాడుతూ ప్రభుత్వం పంటలు నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారం,వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పథకం ద్వారా అదనపు పని దినాలు కలిపించాలని సిపిఎం మండల కన్వీనర్ శ్రీరాములు డిమాండ్ చేశారు. ఈ ఖరీఫ్ లో సాగు చేసిన పంటలు వేరుశనగ,పత్తి,కంది,ఆముదం ఇతర పంటలు ఆగస్టు,సెప్టెంబర్ నెలలో వర్షాలు ఎక్కువ కురవడం వల్ల పూర్తిగా దెబ్బతిన్నాయని తెలిపారు.ఇలాంటి సమయంలో ప్రభుత్వం స్పందించి తుగ్గలి మండలాన్ని కరువు మండలం గా ప్రకటించి,నష్టపరిహారం వెంటనే విడుదల చేసి తుగ్గలి మండల రైతాంగాన్ని ఆదుకోవాలని,వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ ద్వారా అదనపు పని దినాలు కల్పించి 600 రూపాయలకు తక్కువ కాకుండా వేతనం అమలయ్యేటట్టు చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



తిరుచానూరు: నవంబర్ 25, ఉదయం న్యూస్ ప్రతినిధిపద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం నాడు పంచమి తీర్థం చక్రస్నానం దృశ్యాలు..

## ఆళ్లగడ్డలో 28వ తేదీన సీనియర్

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**

రెజ్లింగ్( కుస్తీ)సెలెక్షన్స్ ఆళ్లగడ్డ నవంబర్ 24 ( నంది దాత్రికా) ఆళ్లగడ్డలో నంద్యాల జిల్లా సీనియర్ రెజ్లింగ్( కుస్తీ) ఎంపిక పోటీలను నవంబర్ 28వ తేదీన ( శుక్రవారం ) నిర్వహిస్తున్నట్లు నంద్యాల జిల్లా సెక్రటరీ మరియు ప్రెసిడెంట్ పి సుధాకర్ గారు ( శాంతినికేతన్ విద్యాసంస్థల అధినేత ) తెలిపారు ఈ పోటీలు బాలురకు ఫ్రీ స్టైల్ మెనూ గ్రిక్ రోమన్ స్టైల్ మరియు ఉమెన్ ఫ్రీ స్టయిల్ మూడు విభాగాలలో పోటీల నిర్వహిస్తామని ఈ పోటీలలో పాల్గొనేవారు ఒరిజినల్ ఆధార్ కార్డు మరియు బర్త్ సర్టిఫికేట్ తమ వెంట తీసుకురావాలని రాబర్ట్ గారు అన్నారుఇతర వివరాల కోసం ఆర్గనైజింగ్ సెక్రటరీ కోర్టు డిపి సుబ్బరాయుడు సంప్రదించాలని ఫోన్ నెంబర్స్ 9966 869159 9676 0 9597 9



## నేడు జరిగే కార్మిక కర్షక నిరసన ర్యాలీని జయప్రదం చేయండి

**నరసరావుపేట, ఉదయం న్యూస్, నవంబర్ 25 :**



నవంబర్ 26వ తేదీన కార్మిక కర్షక ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమం జరుగుతుందని దానిని అందరు పాల్గొని జయప్రదం చేయాలని ఏఐటియుసి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు పిలుపునిచ్చారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నవంబర్ 26వ తేదీన ఉదయం 10 గంటలకు బస్టాండ్ దగ్గర నుండి కలెక్టరేట్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ జరుగుతుందని ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు పాల్గొన్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపైన వివరిస్తారని ర్యాలీనిజయప్రదం చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి కార్య నిర్వహణ జిల్లాఅధ్యక్షులు ఉప్పలపాటి రంగయ్య ఏఐటియుసిన కోయి శీను, రైతు సంఘం నాయకులు చిట్యాల శ్రీనివాసరెడ్డి, రొద్ద అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గురవాయిపాలెం లో రైతన్న నీకోసం కార్యక్రమం

**నరసరావుపేట, ఉదయం న్యూస్, నవంబర్ 25 :**



రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. నరసరావుపేట మండలం గురవాయిపాలెం గ్రామంలో నూతనంగా ప్రవేశపెట్టిన రైతన్న నీకోసం కార్యక్రమాన్ని (పా ం బి ం చా ం . కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ, గురవాయిపాలెం గ్రామంలో అన్నదాత సుఖీభవ పథకం మరియు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ( పీఎం – కిసాన్) రెండో విడత నిధులు 400 మంది రైతుల ఖాతాలకు నేరుగా జమ అయినట్లు తెలిపారు. ఈ నిధుల ద్వారా రైతులకు ఆర్థిక భరోసా కల్పించినందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశంసించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన 'రైతన్న మీకోసం' కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే గురవాయిపాలెం గ్రామంలో ఇంటింటికీ తిరిగి రైతులతో మమేకమై, వారి సమస్యలను స్వయంగా విన్నారు. నీటి సమస్యలు, ఎరువుల కొరత, రుణ సదుపాయాలు, మార్కెటింగ్ సమస్యలు తదితర అంశాలపై రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టి తీసుకెళ్లి వెంటనే పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు పెంచాలి.

**ఉదయం న్యూస్ రుద్రవరం.**



ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ అన్నారు. మంగళవారం ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య %ద%ఆరోగ్య అధికారి సందర్శించారు. ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డా.అమర్నాథ్ రెడ్డి డా.నాగశ్రీజారెడ్డి ఆసుపత్రి ద్వారా ప్రజలకు అందజేస్తున్న సేవల గురించి విచారించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రసవాల సంఖ్య పెంచడానికి ఆరోగ్య సిబ్బంది కృషి చేయాలన్నారు. గర్భవతులు పసిపిల్లలకు వ్యాధికి నిరోధక టీకాలు సకాలంలో వేయాలన్నారు. తద్వారా మాతృ మరియు శిశు మరణాల శాతం గణనీయంగా తగ్గించడానికి వీలవుతుందన్నారు.ప్రస్తుతం ఆశాలు మేల్ వాలంటీర్స్ ఇంటింటికి తిరిగి చేస్తున్న లెప్రసి కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ ను అంకిత కేంద్రం లోని దస్త్రాలు పరిశీలించారు.

## రావుల గిరిధర్, ఐపీఎస్.,కి ఘనమైన వీడ్కోలు.

**ఉదయం న్యూస్ వనపర్తి.**

జిల్లా బదిలీ నేపథ్యంలో, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ సేవలను స్మరించుకుంటూ జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు సభ ఘనంగా నిర్వహించారు. తన పదవీకాలమంతా బాల్యవివాహాల నిర్మూలన, సైబర్ నేరాల నివారణ, ప్రజా భద్రతాభివృద్ధి దిశగా అనేక ప్రత్యేక కార్యక్రమాలు, సంస్కరణ చర్యలు, అవగాహన యత్నాలు చేపట్టి, జిల్లాలో శాంతి భద్రతల బలోపేతానికి అహర్నిశం కృషి చేసినందుకు అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు ఆయనకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఐఏఎస్ పాల్గొని, ఎస్పీ ని శాలువాతో, ఘనంగా సత్కరించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లా శాంతి భద్రతల పరిరక్షణలో, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలులో, బాల్యవివాహాల నిర్మూలనలో, సైబర్ నేరాల నియంత్రణలో జిల్లా ఎస్పీరావుల గిరిధర్ ఐపీఎస్ నాయకత్వం విశేషమైనది. ప్రజలకు దగ్గరగా ఉండే పోలీసింగ్ పద్ధతిని అమలులోకి తీసుకువచ్చి, సేవలో సమగ్రత%-%నిబద్ధతకు కొత్త ప్రమాణాలు నెలకొల్పారు.జిల్లా మొత్తానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయి. భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా ప్రజల తరపున మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఎస్పీ గారు మాట్లాడుతూ... ఈ నేల మీద అడుగుపెట్టిన తొలి క్షణం నుంచి ఈ జిల్లా నాకు విధి కంటే ఎక్కువగా, ఒక కుటుంబం లాంటిది అయింది.

# డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం పగడ్బందీగా అమలు చేయాలి

**నంద్యాల, నవంబర్ 25:**



డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం పగడ్బందీగా అమలు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ మధ్యాహ్న బడి భోజన పథకంపై సంబంధిత అధికారులతో స్టీరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ....పిల్లలందరూ ఇష్టపడి 100% భోజనం చేసేలా డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం అమలు చేయాలన్నారు. జిల్లాలో పోషకాహార లోపాన్ని నివారించడానికి, బడికి వస్తున్న పిల్లల సంఖ్యను పెంచేందుకు, పిల్లల మధ్య సామాజిక బంధాలను మెరుగుపరిచేందుకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం అమలు చేస్తున్నామని ఈ పథకంలో ఎటువంటి సమస్యలున్నా తమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలన్నారు. కొన్నిచోట్ల విద్యార్థులు భోజనం చేయకుండా ఇళ్లకు వెళ్లిపోతున్నారని అలా కాకుండా ప్రతి విద్యార్థి భోజనం చేసేటట్లుగా చూడాలన్నారు. కోడిగుడ్లు సకాలంలో పాఠశాలలకు సరఫరా చేసేటట్లు చూడాలని గుడ్లు సరఫరాలో సమస్యలు లేకుండా డ్యామేజ్ ఉన్న, అన్సైజ్ గుడ్లను వెనక్కి పంపించాలన్నారు. విద్యార్థులకు మంచి పోషకాహారాన్ని అందించడమే ప్రభుత్వ ధ్యేయమని విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించేందుకు ప్రధానోపాధ్యాయులు చర్యలు చేపట్టాలన్నారు. సోమవారం నుండి శనివారం వరకు మెనూలో పెట్టే వివిధ ఆహార పదార్థాలపై జాయింట్ కలెక్టర్ కూలంకషంగా వివరించారు. ఈ కార్యక్రమంలో డీఈవో జనార్దన్ రెడ్డి, ఎంఈఓ లు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంస్థాగత నిర్మాణం పై కాంగ్రెస్ దృష్టి

**అరకలోయ ఉదయం న్యూస్,/**



కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు క్షేత్రస్థాయి కార్యకర్తల అభిప్రాయం ఆధారంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ డిసిసి అధ్యక్షుడిని నియమించనున్నట్లు ఒడిశా రాష్ట్ర ఏఐసీసీ పరిశీలకుడు డెబాసిస్ పట్నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమం లో బాగాంగ నే సోమవారం అరకులోయ మండల కేంద్రంలోని అక్షయ ఇన్ లో జరిగిన "సంఘటన్ సృజన్ అభియాన్" కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశం ఏఐసీసీ సభ్యుడు వేగు వెంకటేష్ సమక్షంలో అల్లూరి జిల్లా డిసిసి శతక బుల్లి బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశీలకుడు డెబాసిస్ పట్నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నిస్వార్థంగా ప్రజల కోసం పనిచేస్తోందని ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి శక్తి మేరకు పని చేయాలని కోరారు. కొత్త ప్రాతినిధ్యానికి తగిన ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా సంస్థాగతంగా పార్టీ ను గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కార్యకర్తల అభిప్రాయాల సేకరించిన తర్వాత జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నియమాకం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. రాబోయో మూడు రోజుల్లో అల్లూరి జిల్లా లోని ప్రతి మండలంలో ఉన్న కార్యకర్తలతో ప్రత్యక్షంగా సమావేశాలు జరిగి అభ్యర్థుల దరఖాస్తులు సేకరించబడతాయని స్పష్టం చేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ను మరింత బలోపేతం చేయడం కమిటిలను పునర్వ్యవస్థీకరించడం కార్యకర్తల భాగస్వామ్యాన్ని నెలకొల్పడం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, యాహూ గాంధీ, సోనియా గాంధీ లక్ష్యమన్నారు. డిసిసి అధ్యక్ష పదవికి ఆసక్తి ఉన్న వారు పరశీలక బృందం అందజేసిన ఫార్మ్ ద్వారా అధికారికంగా దరఖాస్తులు సమర్పించవచ్చని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్త కు గుర్తింపు సముచిత స్థానం ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అల్లూరి పీసీసీ సభ్యుడు వంతల సుబ్బారావు నాకు నోగేలి చంద్రకళ, పిసిసి డెలివరీ అరకు నియోజకవర్గ అరకు అసెంబ్లీ ఇన్‌చార్జ్ శెట్టి గంగాధర్ స్వామి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మొస్య ప్రేమ్ కుమార్, ఓబిసి ఏ,ఎస్,ఆర్ జిల్లా అధ్యక్షుడు కానూరి ప్రవీణ్,ఉల్లి నీలవేణి,బురిడీ డేవిడ్ ,సమిరెడ్డి బాలకృష్ణ, పాంగి గంగాధర్ ,అర్మబోయిన శాంతి,సీదరి సుబ్బారావు,తో పాటు స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమం అనంతరం పార్టీ ను బలోపేతం చేసే కార్యాచరణ పై చర్చించారు.

# చిరుధాన్యాల వినియోగం మానవుల జీవనశైలిలో అనేక అనుకూల మార్పులు తీసుకొస్తాయి

**నంద్యాల, నవంబర్ 25:-**

చిరుధాన్యాల వినియోగం వల్ల మానవుల ఆరోగ్య జీవనశైలిలో అనేక అనుకూల జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రముఖ ఆహార శాస్త్రవేత్త, మిలెట్స్ మాన్ ఆఫ్ ఇండియాగా పిలువబడే డాక్టర్ ఖాదర్ వలీ గారిచే భారతీయ స్టేట్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో చిరుధాన్యాల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు, పోషక విలువలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ రీజనల్ మేనేజర్ సూర్య ప్రకాష్, డిప్యూటీ జనరల్ మేనేజర్ వి.హేమ, ఆర్ఎఆర్ఎస్ డైరెక్టర్ డా.జాన్సన్, నంద్యాల మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా.సురేఖ, రిటైర్డ్ ప్రొఫెసర్ గంగిరెడ్డి, మిబుల్స్ వ్యవస్థాపకులు ఎ.వి.రామ్ సుబ్బారెడ్డి, ఎస్బిఐ బ్యాంకు సిబ్బంది, ఆరోగ్య అభిలాషులు, గృహిణులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ మాట్లాడుతూ, చిరుధాన్యాల వినియోగం మానవుల జీవనశైలిలో అనేక అనుకూల మార్పులను తీసుకురావడంతో పాటు ఆరోగ్య పరంగా కూడా ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. శారీరక, మానసిక వికాసానికి చిరుధాన్యాలు దోహదపడతాయని చెప్పారు. మిల్లెట్స్‌ను ఆహారంలో చేరుస్తే రక్తంలో చక్కెర స్థాయిల నియంత్రణ, జీర్ణక్రియ మెరుగుదల, ఎముకలకు బలాన్నందించడం వంటి ప్రయోజనాలు లభిస్తాయని తెలిపారు. వీటిలో ఫైబర్, ప్రోటీన్, కాల్షియం, ఐరన్, మెగ్నీషియం వంటి పోషకాలున్నందున మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు ఉన్నవారికి చిరుధాన్యాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు. అంతకుముందు డాక్టర్ ఖాదర్ వలి మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్య రక్షణకు సిరిధాన్యాలే మార్గమన్నారు. సిరి ధాన్యాలు భారతీయ ఆహార వ్యవస్థలో శతాబ్దాలుగా ఉన్న సంప్రదాయ ధాన్యాలు అని, ఆధునిక జీవనశైలి కారణంగా పక్కనపెట్టబడిన ఈ ధాన్యాల పునరాగమనమే భవిష్యత్తు ఆరోగ్య రక్షణకు మార్గమని పేర్కొన్నారు. మధుమేహం, రక్తపోటు, కొవ్వు పెరుగుదల, హార్మోన్ అసమతౌల్యం, హృదయ రోగాలు వంటి అనేక దీర్ఘకాలిక వ్యాధులను నియంత్రించడంలో సిరి ధాన్యాలు ముఖ్య పాత్ర పోషిస్తాయని శాస్త్రీయ ఉదాహరణలతో వివరించారు. సిరి ధాన్యాల సాగు పర్యావరణానికి అనుకూలమని, తక్కువ నీటితో మరియు తక్కువ వ్యయంతో పెంచవచ్చు కాబట్టి రైతులకు ఆర్థికంగా కూడా లాభదాయకమని తెలిపారు. రసాయన ఎరువుల అవసరం లేకుండా సహజ పద్ధతుల్లోనే మంచి ఉత్పత్తి ఇచ్చే ఈ ధాన్యాలను ప్రోత్సహించడం ప్రభుత్వాలూ, రైతులూ, వినియోగదారులూ సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలి అని సూచించారు. మనుషుల ఆరోగ్య శైలి, జీవన విధానాలు, చిరుధాన్యాల ప్రాముఖ్యత పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. అదే విధంగా కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులు కూడా చిరుధాన్యాల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి వివరించారు.



# వైయస్సార్సీపి పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా వంకెల పెద్ద పోలిరెడ్డి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

బద్వేల్ మండలం గొడుగునూరు గ్రామానికి చెందిన వంకెల పెద్ద పోలిరెడ్డి వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమించారు ఆయనను పలువురు పార్టీలకు అతీతంగా అభినందించారు. ఆయన సొంత పంచాయతీ అయిన గొడుగునూరు పుటాయపల్లె గ్రామ పంచాయితీ వైఎస్ఆర్సిపి నాయకులు బంధువులు మిత్రులు అలాగే బద్వేల్ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులు ఆయనకు అభినందనలు తెలియజేశారు

# రొంపిచర్ల ఎస్సైగా హరిబాబు బాధ్యతలు స్వీకరణ

**రొంపిచర్ల, ఉదయం న్యూస్, నవంబర్ 25 :**



రొంపిచర్ల మండలం పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా హరిబాబు బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు నరసరావుపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఎస్సై గా పనిచేశారు. సాధారణ బదిలీలలో భాగంగా జిల్లా కేంద్రమైన నరసరావుపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి నేడు రొంపిచర్ల మండలం పోలీస్ స్టేషన్ నూతన ఎస్సై గా బాధ్యతలు స్వీకరించారు.

# క్రీడాకారులకు అన్ని విధాలుగా సహకరిస్తా : బుడ్డా రాజశేఖర్ రెడ్డి గారు

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



శ్రీశైలం నియోజకవర్గ క్రీడాకారులకు అన్ని విధాలుగా సహకరిస్తానని శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ.బుడ్డా రాజశేఖర్ రెడ్డి గారు తెలిపారు. ఈ సందర్భంగా ఆత్మకూర్ టీడీపీ కార్యాలయంలో ఖోఖో క్రీడల్లో రాష్ట్రస్థాయి లో వెళ్ళబోతున్న ఖోఖో బాలబాలికల జట్లకు అభినందనలు తెలిపారు. బుడ్డా రాజశేఖర్ రెడ్డి గారు మాట్లాడుతూ గత 10 రోజులుగా శిక్షణ తీసుకొనే క్రీడాకారులకు అన్ని విధాలుగా సహకరిస్తున్నామని రాష్ట్రం లో ఎక్కడ లేని విధంగా ఇండోర్ స్టేడియం లో ఫ్లడ్ లైట్ లు ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. శిక్షణ ఇచ్చే ఖోఖో శిక్షకులు మెహబూబ్ ను అభినందించారు. క్రీడాకారులకు జిల్లాస్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి లో పాల్గొనేలా చేసే అహర్నిశలు కష్టపడుతున్న ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా మరియు నిమ్మి.కృష్ణ యాదవ్ ను అభినందించారు. తమ తరపున స్టేడియం లో హాస్టల్ వసతి ఏర్పాటు చేశామని అలాగే ఒంగోలు గౌతమి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ.అంకయ్య చౌదరి బోజన వసతి ఏర్పాటు చెయ్యడం గర్వించదగ్గ విషయమన్నారు. ప్రతి ఒక్కరు చదువుతో పాటు క్రీడల్లో రాణించి దేశానికి మంచి పేరు తేవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు

# సీతారామ విగ్రహ ప్రతిష్టకు మంత్రి ఆనంను ఆహ్వానించిన బద్వేల్ దేవాలయ కమిటీ సభ్యులు



**బద్వేలు ఉదయం ప్రతినిధి**

బద్వేల్ మున్సిపాలిటీ తెలుగు గంగ కాలనీలో నూతనంగా ఆవిష్కరించిన శ్రీ సీతారామ స్వామి దేవాలయం లో శ్రీ సీతా ,లక్ష్మణ, హనుమత్సమేత శ్రీరామచంద్రస్వామి వారి నూతన విగ్రహ ప్రతిష్ట, కుంభాభిషేక మహోత్సవానికి దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ని ఆహ్వానించిన తెలుగు గంగా ఆలయ కమిటీ సభ్యులు

# ఎల్.ఆర్.ఎస్, బి.పి.ఎస్ దరఖాస్తులు త్వరగా పరిష్కరించండి.

**ఇంచార్జి జాయింట్ కలెక్టర్, కమిషనర్ ఎన్.మౌర్య.**



ప్రజల నుండి వచ్చిన ఎల్.ఆర్.ఎస్, బి.పి.ఎస్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని ఇంచార్జి జాయింట్ కలెక్టర్, కమిషనర్ ఎన్.మౌర్య పట్టణ ప్రణాళిక విభాగం అధికారులను ఆదేశించారు. ఎల్.ఆర్.ఎస్, బి.పి.ఎస్ దరఖాస్తుల పరిష్కారం, తదితర అంశాలపై పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులతో మంగళవారం కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అక్రమ నిర్మాణాలు, లే అవుట్లు క్రమబద్ధీకరణ చేసుకునేందుకు ప్రభుత్వం ఎల్.ఆర్.ఎస్, బి.పి.ఎస్ ద్వారా ప్రజలకు అవకాశం కల్పించిందని తెలిపారు. దీంతో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని తెలిపారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. నగరంలో రోడ్లను, ఫుట్ పాత్ లు ఆక్రమించడం జరగకుండా నిత్య పర్యవేక్షణ చేయాలని తెలిపారు. భవన నిర్మాణాలు ప్లాన్ ప్రకారం కాకుండా డీవేయేషన్ చేసి నిర్మాణాలు చేపడుతున్న వాటిని ప్రాథమిక దశలోనే అడ్డుకోవాలని తెలిపారు. అలాగే అనధికారిక ప్రకటన బోర్డులు ఏర్పాటు చేయకుండా చూడాలని అన్నారు. పెండింగ్ ఉన్న ప్రకటనల పన్నులు వసూలు చేయాలని అన్నారు. నిబంధనలను అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎల్.ఆర్.ఎస్, బి.పి.ఎస్ ను నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ ప్రజలను కోరారు. ఈ సమీక్షా సమావేశంలో ఏసీపీ లు మూర్తి, మధు, సర్వేయర్లు కోటేశ్వరరావు, గురువా రెడ్డి, మేనేజర్ హాసిమ్, టి.పి.ఎస్. వంశి, టిపిబివో లు, ప్లానింగ్ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# వీది కుక్కల భారీనుండిప్రజలకు రక్షణ కల్పించండి:

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



సిపిఎం కొత్తపల్లి: మండలంలో వీది కుక్కలు ప్రజల పైన పశువుల పైన దాడి చేస్తున్నాయి కుక్కల దాడికి గురైన పశువులు రాబిస్ వ్యాధి చోకి చనిపోతున్నాయని అధికారులు వీధి కుక్కల బారి నుండి ప్రజలకు పశువులకు రక్షణ కల్పించే చర్యలు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి ఏసురత్నం మండల కార్యదర్శి ఎన్ స్వాములు డిమాండ్ చేశారు మంగళవారం నాడు కొత్తపల్లి మండల కేంద్రంలో వాళ్ళు మాట్లాడుతూ మండల కేంద్రంతో పాటు లింగాపురం శివపురం సింగరాజు పల్లె గోకవరం తదితర గ్రామాల్లో వీధి కుక్కలు ఎక్కువై ప్రజల పైన దాడి చేస్తున్నాయి కుక్కలు గుంపులు గుంపులుగా రోడ్లపై తిరుగుతూ ద్విచక్రవాహనదారుల పైన ఒంటరిగా వెళుతున్న మహిళలు చిన్నపిల్లల పైన దాడి చేసి గాయపరుస్తున్నాయి కుక్కల భయంతో ప్రజలు ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు సింగరాజు పల్లి గ్రామంలో కుక్కల దాడికి గురై ఎద్దులు బర్రెలు ఆవులు మృతి చెందాయన్నారు కుమ్మరి వెంకటస్వామికి చెందిన 70 వేల విలువ కలిగినటువంటి ఎద్దు, నక్క రమేష్ కు చెందిన పాలిచ్చే బర్రె నక్క దావీదుకు చెందిన బర్రె దూడ నక్క దాచుకు చెందినటువంటి బర్రె దూడ కుక్క కాటుకు గురై గతంలో మృతి చెందాడు ఈరోజు మారేడు యోహానుకు చెందిన ఆవు కుక్క కాటు గురై రాబిస్ వ్యాధి చెందిందని తెలిపారు రాబిస్ వ్యాధి నివారణ కోసం పశువులకు వ్యాక్సిన్లు వేయించినప్పటికీ పశువులు చనిపోతున్నాయని పంచాయతీ అధికారులు ఎంపీడీవో సంబంధిత అధికారులు కుక్కల భార్య నుండి ప్రజలను, పశువులను కాపాడేందుకు చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు

# అయ్యప్ప భక్తునిపై దాడి: గురుస్వామి నరసింహ రెడ్డి పై దాడి చేసిన ఆంజనేయులు, శివ లు.

**బద్వేలు ఉదయం ప్రతినిధి**




బద్వేల్ నియోజకవర్గం అట్లూరు క్రాస్ రోడ్ : నిన్నటి దినం కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం లోని అట్లూర్ మండలం అట్లూరు క్రాస్ రోడ్ వద్ద గల అయ్యప్ప స్వామి ఆలయం నందు గురు స్వామి నరసింహారెడ్డి పై దుండగులు దాడి చేసి తీవ్రంగా గాయపరచడం జరిగింది. గత 20 సంవత్సరాలు నుండి అట్లూరు క్రాస్ రోడ్ నందు అయ్యప్ప స్వామి గుడి నిర్మించి అక్కడే పూజా మాలధారణలు నిర్వహిస్తున్నారు. గుడికి వెనుక భాగంలో గుడికి సంబంధించిన స్థలాన్ని రెడ్డిపల్లి గ్రామస్తులైన ఆంజనేయులు ,శివ జె సి బి తో స్థలం చదును చేసి ఆక్రమించుకొనుటకు ప్రయత్నం చేయగా గురు స్వామి అయిన నరసింహారెడ్డి స్థలం ఆక్రమణ పై అభ్యంతరం చెప్పగా గురుస్వామిపై మారణ ఆయుధాలతో దాడి చేయగా తలకు బలమైన గాయాలు అయ్యాయి గాయపడిన నరసింహారెడ్డి కడపలో ఉన్న రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు అతని పరిస్థితి ఆందోళనకారంగా ఉందని వైద్యులు తెలిపారు. అయ్యప్ప మాలలో ఉండగా అతనిపై దాడి చేయడం చాలా దుర్మార్గమని అయ్యప్ప భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి దాడులకు అట్లూరు మండలంలో బడా నాయకుల అండతో రెచ్చిపోయిన భూ కబ్జాదారులు ఆంజనేయులు ,శివ ను తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని అఖిల భారత రెడ్డి సంఘం డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు రాష్ట్రంలో ఎక్కడ గాని జరగకుండా ప్రభుత్వము మరియు అధికారులు ఉక్కు పాదం మోపాలి. దాడి చేసిన నిందితులను తక్షణమే అరెస్ట్ చేయని పక్షంలో అఖిల భారత రెడ్డి సంఘం పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఇలాంటి దాడులను ప్రజలందరూ ఖండించాలని కోరారు

# కాటన్ మిల్లు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

**తిరుపతి: నవంబర్ 25, ఉదయం న్యూస్ ప్రతినిధి.**



తిరుపతి కాటన్ మిల్లు ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు మంగళవారం ఎంపీ గురుమూర్తిని కలిసి తమ సమస్యలను వివరించారు. మిల్లు మూతపడిన తర్వాత తమకు రావాల్సిన జీతాలు, పీఎఫ్, గ్రాట్యూటీ వంటి బకాయిలు ఇంకా చెల్లించకపోవడం వలన తమ కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. 1997 నుంచి పనిచేస్తున్న ఉద్యోగులకు ఇప్పటివరకు గ్రాట్యూటీ చెల్లించలేదని, 110 మంది శాశ్వత ఉద్యోగులకు గత 10 నెలలుగా జీతాలు చెల్లించకపోవడం తీవ్ర అన్యాయమని ఎంపీకి వివరించారు. అలాగే పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు పూర్తి గ్రాట్యూటీ ఇవ్వలేదని, వారికి కేటాయించిన క్వార్టర్లు శిథిలావస్థలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సమస్యలను పరిష్కరించి తమకు న్యాయం చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. గతంలో తమ పక్షాన నిలబడి ఈ సమస్యలను పార్లమెంట్‌లో పలుమార్లు ప్రస్తావించి, కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినందుకు ఎంపీ గురుమూర్తికి ఉద్యోగులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అప్పటి కేంద్ర జౌళి శాఖా మంత్రి పీయూష్ గోయల్‌ను కలిసి ప్రత్యేకంగా కోరిన విషయాన్ని గుర్తు చేశారు. మిల్లు పునరుద్ధరణకంటే ముందుగా పెండింగ్‌లో ఉన్న జీతభత్యాలు, పీఎఫ్ బకాయిలను వెంటనే చెల్లించాలని కోరగా, ఆ సమయంలో ప్రభుత్వం మొత్తం బకాయిలను చెల్లించి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఉద్యోగుల సమస్యలు ఇంకా పూర్తిగా పరిష్కరించబడకపోవడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. ఈ సమస్యను మరోసారి పార్లమెంట్ వేదికగా బలంగా వినిపించి, ఉద్యోగులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని ఎంపీ గురుమూర్తి వారికి హామీ ఇచ్చారు.

# ప్రభలవీడులో 'అన్నదాత సుఖీభవ %-% రైతన్న మీకోసం' కార్యక్రమం

**లిబద్వేల్ టిడిపి ఇన్‌ఛార్జ్ రితేష్ కుమార్ రెడ్డి పర్యటన**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ నియోజకవర్గంలోని బి.కోడూరు మండలం ప్రభలవీడు పంచాయతీ, ప్రభలవీడు గ్రామంలో అన్నదాత సుఖీభవ, రైతన్న మీకోసం కార్యక్రమంలో టిడిపి ఇన్‌ఛార్జ్ రితేష్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి రైతులను కలుసుకొని నేరుగా వారితో మాట్లాడి, అన్నదాత సుఖీభవ నిధులు సకాలంలో జమయ్యాయా, ఏవైనా సాంకేతిక లేదా పరిపాలన సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. రైతుల సమస్యలను వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేసి పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా చూస్తోంది అని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో మళ్లీ రైతులకి మంచి రోజులు వచ్చాయి, అని రితేష్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, బి.కోడూరు మండల అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, మండల సొసైటీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, పెద్దిరెడ్డి, అమర్నాథ్ రెడ్డి ఎల్ ఎస్ బి డ్యాం వైస్ చైర్మన్ , రామ్మోహన్ రెడ్డి, శేషారెడ్డి, మార్కెట్ యాడ్ చైర్మన్ సుప్రజ , మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి, రవీంద్రారెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ స్టేట్ సెక్రటరీ జగదీశ్వర్ రెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య కాశి నాయన మండలం సొసైటీ అధ్యక్షుడు బంగారు గురువు రెడ్డి, పోరుమామిళ్ల మండలం సొసైటీ అధ్యక్షుడు కల్లూరు కృష్ణారెడ్డి స్థానిక నాయకులు కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

ఉదయం



# భోజనం చేశాక తాగితే షుగర్ కంట్రోల్

నేటి కాలంలో చాలా మంది షుగర్‌తో బాధపడుతున్నారు. ఈ సమస్యని తగ్గించుకోవాలంటే కొన్ని ఆయుర్వేద మార్గాలను ఫాలో అవ్వాల్సిందే. అలాంటి కొన్ని టిప్స్ గురించి తెలుసుకుందాం.
బాడీలో చక్కెర, ఇన్సులిన్ పెరిగిపోవడమే డయాబెటిస్ అనే సమస్య. మీరు సరైన డైట్, మెడిసిన్, హెల్దీ డైట్ ఫాలో అయితే, ఈ సమస్యని అదుపులో ఉంచుకోవచ్చు. షుగర్ ఉన్నవారు వారి డైట్‌పై దృష్టి సారించాలి. కొన్ని ఫుడ్స్ మాత్రమే తీసుకోవాలి.
డైటీషియన్ ప్రకారం.. షుగర్‌ని కంట్రోల్ చేసేందుకు డైటీషియన్ షీనమ్ మల్హోత్రా కొన్ని టిప్స్‌ని తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసుకున్నారు. ఈ ఇంటి చిట్కాలని ఫాలో అయితే షుగర్ కంట్రోల్ అవుతుందని ఆమె చెబుతున్నారు. మరి అవేంటో తెలుసుకోండి.
మెంతి నీరు.. షుగర్‌ని కంట్రోల్ చేయడంలో మెంతులు బాగా పనిచేస్తాయి. ఈ నీటిలో







కార్బోహైడ్రేట్స్, చక్కెర శోషణని కంట్రోల్ చేయడంలో హెల్ప్ చేస్తాయి. చక్కెర స్థాయిలు పెరగకుండా చేస్తాయి. షుగర్ కంట్రోల్ చేయడానికి ఏం చేయాలంటే ముందుగా రాత్రి పడుకునే ముందు ఓ టేబుల్ స్పూన్ మెంతులని గ్లాసు నీటిలో నానబెట్టి ఆ నీటిని ఉదయాన్నే ఖాళీ కడుపుతో రాయాలి. దీని వల్ల డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది.
గోధుమ పిండి బదులు.. సాధారణంగా షుగర్ ఉన్నవారు సాధారణ పిండితో చేసిన వంటలు తినే బదులు రాగులు, జొన్నలు, కొర్రలు వంటి తృణధాన్యాలతో తయారు చేసిన పిండిని వాడాలి. దీని వల్ల ఫైబర్ అందుతుంది. ఇందులో గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది.
యాంటీ డయాబెటిక్ పౌడర్.. అదే విధంగా, ఓ బెస్ట్ పౌడర్ గురించి చెబుతున్నారు డైటీషియన్. అదేంటంటే.. సోంపు, వాము, జీలకర్రలని సమాన పరిమాణంలో తీసుకుని డ్రై రోస్ట్ చేసి పౌడర్‌లా చేయాలి. దీనిని ఏయిర్ టైట్ గాజు కంటెయినర్‌లో స్టోర్ చేసుకోవచ్చు. ఈ పౌడర్‌ని రోజూ భోజనం చేశాక ఓ గ్లాసు గోరువెచ్చని నీటిలో ఓ స్పూన్ పరిమాణంలో కలిపి తాగాలి. ఇలా చేయడం వల్ల చాలా వరకూ షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతాయి. వీటిని ఫాలో అయ్యే ముందు.. షుగర్ కంట్రోల్ అయ్యే ముందు ఈ ఆయుర్వేద పదార్థాలను తీసుకునే ముందు మీరు ఓ సారి డాక్టర్‌ని కలవడం చాలా ముఖ్యం. మీరు ఏదైనా ఆహార పదార్థాలను డైట్‌లో చేర్చే ముందు డాక్టర్‌ని సంప్రదించాలి.



# ఈ జ్యూస్ తాగితే.. నొప్పులు తగ్గుతాయ్..!



నోని పండు.. దీనిని వామిట్ ఫ్రూట్ అని కూడా అంటారు. తెలుగులో దీన్ని తొగరు పండు అని పిలుస్తారు. నోని పండు చూడటానికి బంగాళాదుంప ఆకారంలో, పసుపు, లేత ఆకుపచ్చ రంగులో ఉంటుంది. దీని లోపల చిన్నచిన్న గింజలు ఉంటాయి. గతంలో ఈ పండు గురించి చాలామంది తెలియదు. దీని ఔషధ గుణాలు, పోషక విలువలు తెలుసుకున్న తర్వాత.. తెలుగు రాష్ట్రాల్లో చాలా చోట్ల దీన్ని పండిస్తున్నారు. నోని పండు ఔషధాల గని. ఈ పండులో విటమిన్ సి, బయోటిన్, ఫోలేట్, విటమిన్ ఇ, మొక్కల ఆధారిత ఫ్లేవనాయిడ్లు, యాంటీఆక్సిడెంట్ లక్షణాలతో కూడిన ఆర్గానిక్ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి.
జీవక్రియ మెరుగుపడుతుంది.. నోని పండ్లలో కేలరీలు తక్కువగా ఉంటాయి. ఇది ఫైటో న్యూట్రియెంట్ల స్టోర్ హౌస్, ఇవి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి. ఇవి శరీరంలోని వివిధ జీవరసాయన ప్రతిచర్యలకు ఆహారాన్ని శక్తిగా మార్చడం ద్వారా సరైన జీవక్రియను సంరక్షించడంలో సహాయపడతాయి. హానికరమైన ఫ్రీ రాడికల్స్‌ను తొలగించడంతోపాటు ఆరోగ్యకరమైన కణాలను ఆక్సీకరణం మరియు దెబ్బతినకుండా కాపాడతాయి. వ్యాయామానికి ముందు.. నోని జ్యూస్ తాగితే శరీరానికి పుష్కలంగా శక్తి అందుతుంది. శక్తి స్థాయిలను పెంచుతుంది, కండర కణాలు అరిగిపోకుండా కాపాడుతుంది.



ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఇవి పాటించడం వల్ల ఫలితాలు అనేవి వ్యక్తిగతం మాత్రమే. వీటిని పాటించే ముందు డైటీషియన్‌ని సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.
కీళ్ల నొప్పులు తగ్గిస్తుంది.. రుమటాయిడ్ ఆర్థరైటిస్, గౌట్, ఆస్టియోపోరోసిస్ వంటి సమస్యల్లో కీళ్ల నొప్పులను తగ్గించడానికి నోని జ్యూస్ అద్భుతంగా పనిచేస్తుంది. రోజూ ఒకటి నుంచి రెండు గ్లాసుల నోని జ్యూస్ తాగితే.. బంధన కణజాలం వశ్యత మెరుగుపడుతుంది. దీనిలోని యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు.. వాపును తగ్గించి నొప్పి నుంచి ఉపశమనం ఇస్తాయి.
గుండెకు మంచిది.. నోని పండ్లలో.. పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. ఇది హైపర్‌టెన్షన్‌ను తగ్గించడానికి, రక్తపోటును కంట్రోల్‌లో ఉంచడానికి, లక్ట్రోలైట్ సమతుల్యతను కాపాడుకోవడానికి, శరీరంలోని రక్త నాళాలు, రక్త ప్రసరణను ఆరోగ్యంగా ఉంచడానికి పొటాషియం సహాయపడుతుంది. నోని జ్యూస్‌లోని యాంటీఆక్సిడెంట్లు, పాలీఫెనాల్స్ చెడు కొలెస్ట్రాల్, సి-రియాక్టివ్ ప్రోటీన్ స్థాయిలను తగ్గిస్తాయి. ఇవి రక్తంలో మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతాయి. అథెరోస్క్లెరోసిస్, హృదయ సంబంధ వ్యాధులు, ఇతర గుండె సమస్యల ముప్పును తగ్గిస్తాయి.



ఇమ్యూనిటీ పెంచుతుంది.. నోని పండులో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. విటమిన్ సి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇది ఇమ్యూనిటీని మెరుగుపరుస్తుంది, ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది. విటమిన్ తరచుగా వచ్చే జ్వరం, దగ్గు, జలుబు అలాగే సీజనల్ ఇన్‌ఫెక్షన్లు, మధుమేహం, గుండె జబ్బులు, క్యాన్సర్, డిమెన్షియా, ఊపిరితిత్తుల శ్వాసకోశ వైకల్యాలు వంటి దీర్ఘకాలిక వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది. . నోనిలో కెరోటినాయిడ్ యాంటీఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. ఇవి శరరీరం నుంచి ఫ్రీ రాడికల్స్‌ను తొలగిస్తాయి. శారీరక దృఢత్వం, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.
ఆరోగ్యకరమైన చర్మం, జుట్టు అందిస్తుంది.. నోని పండులో విటమిన్ సి, బయోటిన్, జింక్, కాపర్, సెలీనియం, ఫైటోన్యూట్రియెంట్స్ వంటి పోషకాలు.. చర్మ ఆకృతిని రియాక్టివేట్ చేస్తాయి, జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. నోని జ్యూస్‌లో యాంటీఆక్సిడెట్స్, యాంటీమైక్రోబియల్ గుణాలు శరీరాన్ని డిటాక్స్ చేస్తాయి. వృద్ధాప్య ఛాయలను ఆలస్యం చేస్తాయి. ఇవి కొల్లాజెన్ సంశ్లేషణను పెంచుతాయి. మొటిమలు, మచ్చలను నయం చేస్తాయి. చర్మ ఛాయను మెరుగుపరుస్తాయి.



# ఉదయం పూట ఈ గ్రీన్ స్మూతీ తాగితే..



మనం ఆరోగ్యంగా ఉండటానికి.. సమతుల్య ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, ప్రశాంతమైన నిద్ర చాలా కీలకం. ముఖ్యంగా.. మన ఆరోగ్యాన్ని రక్షించుకోవడానికి పోషకాహారం ఎంతో అవసరం. ఈ క్రమంలో- ప్రత్యేకించి ఉదయాన్నే మనం తీసుకునే ఆహారం విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఉదయం పూట మన డైట్‌లో పోషకాహారంపై శ్రద్ధ వహించాలని నిపుణులు సూచిస్తున్నారు. మీరు ఉదయం పూట ఈ హెల్తీ స్మూతీ తాగితే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. ఈ హెల్తీ స్మూతీ ఎలా తయారు చేసుకోవాలి, ఆరోగ్య ప్రయోజనాల గురించి ఈ స్టోరీలో చూద్దాం.
కావలసిన పదార్థాలు..
లెట్యూస్ ముక్కలు - అరకప్పు, పాలకూర - అరకప్పు, వాము ఆకులు - అరకప్పు, అవిసె గింజలు - 2 టీస్పూన్లు, సబ్జా గింజలు - 2 టీస్పూన్లు, అరటిపండు ముక్కలు - అరకప్పు, కొబ్బరి నీళ్లు - కప్పు, ఇలా తయారు చేసుకోండి..
ముందుగా గింజలన్నింటినీ కొబ్బరి నీళ్లలో 10 నిమిషాల పాటు నానబెట్టాలి. ఈ లోపు ఆకుకూరలన్నీ శుభ్రం చేసి పెట్టుకోవాలి. ఆ తర్వాత పైన పేర్కొన్న పదార్థాలన్నీ మిక్సీ జార్‌లో వేసి బ్లెండ్ చేయండి. అంతే టేస్టీ.. హెల్తీ.. స్మూతీ రెడీ అవుతుంది.
లెట్యూస్‌లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. దీనిలోని విటమిన్లు శరీరంలో ఇన్ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. దీనిలో క్యాలరీలు తక్కువగా ఉంటాయి, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. దీనిలో విటమిన్ ఏ, కె గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. బరువును కంట్రోల్‌లో ఉంచుతాయి. లెట్యూస్‌లోని జీక్సంతిన్, లుటిన్ కళ్ల ఆరోగ్యాన్ని రక్షిస్తాయి, కంటి చూపును మెరుగుపరుస్తాయి. లెట్యూస్‌లోని విటమిన్ కొల్లాజెన్ ఉత్పత్తిలో తోడ్పతాయి (ఎముక నిర్మాణంలో మొదటి దశ). విటమిన్ %ఖ% మృదులాస్థి, బంధన కణజాలాలను నిర్మించడంలో సహాయపడుతుంది.
లెట్యూస్‌లోని పదార్థాలు.. మెదడులోని న్యూరానల్ సెల్ మరణాన్ని నియంత్రిస్తాయని అధ్యయనాలు చెబుతున్నాయి.
పాలకూర కంటి ఆరోగ్యానికి ఎంతో మంచిది. ఇందుకు ఈ ఆకుకూరలోని 'ఎ', 'సి', 'కె'.. విటమిన్లే కారణం.
యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా లభించే వాము ఆకులు జీర్ణశక్తిని పెంచడానికి, వాపును తగ్గించడానికి దోహదం.
అవిసె గింజల్లోని ఒమెగా- 3 ఫ్యాటీ యాసిడ్స్ బ్రెస్ట్‌క్యాన్సర్, ప్రొస్టేట్ క్యాన్సర్ ముప్పును తగ్గిస్తాయని తాజా అధ్యయనాలు చెబుతున్నాయి.








సబ్జా గింజల్లో అధికంగా ఉండే ప్రొటీన్, ఫైబర్ పదార్థం బరువు తగ్గడంలో సహకరిస్తాయి. శరీరం కోల్పోయిన తేమను తిరిగి అందించడంలో కొబ్బరి నీళ్లు ముఖ్య పాత్ర పోషిస్తాయి. అలాగే రక్తపోటును అదుపులో ఉంచుకోవడానికి, మూత్రపిండాల్లో రాళ్లు రాకుండా కొబ్బరి నీళ్లు తోడ్పడతాయి.

# ఈ జ్యూస్ తాగితే జుట్టు పొడుగ్గా పెరుగుతుందట..



నేటి కాలంలో జుట్టు సమస్యలు చాలా కామన్ అయిపోయాయి. జుట్టు రాలడం, చిట్లడం ఇలాంటి సమస్యలని దూరం చేసి జుట్టు పొడుగ్గా పెరగాలంటే టిప్స్ పాటించడంతో పాటు హెల్దీ డైట్ కూడా చాలా ముఖ్యం. ఇది ఆరోగ్యాన్ని పెంచడంతో పాటు జుట్టు ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది. అలాంటి హెల్దీ డైట్‌లో ఓ డ్రింక్ గురించి తెలుసుకోండి. అదే ఎబిసిజి జ్యూస్. ఆ జ్యూస్ ఏంటి. దీని గురించి పూర్తి వివరాలు ఏంటో తెలుసుకోండి.
ఏబీసీజీ జ్యూస్.. ఏబీసీజీ జ్యూస్‌లో జుట్టు పెరుగుదలని పెంచే గుణాలు ఉన్నాయి. అసలు ఏబీసీజీ జ్యూస్ అంటే.. ఏ అంటే ఆపిల్, బీ అంటే బీట్‌రూట్, సీ అంటే క్యారెట్, జీ అంటే జింజర్.. ఈ నాలుగింటిని కలిపి జ్యూస్‌లా తయారు చేస్తారు. ఈ జ్యూస్‌లో జుట్టుని పెంచే విటమిన్స్, యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి.



ఎలా చేయాలంటే..
ముందుగా ఓ యాపిల్, ఓ బీట్‌రూట్, ఓ క్యారెట్, చిన్న అల్లం ముక్క వీటన్నింటిని బాగా కడిగి పీల్ చేయాలి. తర్వాత చిన్న చిన్న ముక్కలుగా కట్ చేయాలి. ఈ ముక్కల్ని మిక్సీ జార్‌లో వేసి పేస్టులా రుబ్బాలి. మరీ చిక్కగా ఉంటే నీరు పోసి మిక్సీ పట్టాలి. తర్వాత స్ట్రైనర్ చేయాలి.





నిమ్మరసం.. వడపోసిన జ్యూస్‌లో మీకు ఇష్టం అనుకుంటే నిమ్మరసం కలపాలి. ఇందులో విటమిన్ సి ఎక్కువగా ఉంటే ఇది శిరోజాల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కాబట్టి, కలిపి హ్యాపీగా తాగొచ్చు.
ఉసిరి పొడి.. ఈ జ్యూస్‌ని మరింత హెల్దీగా చేయాలంటే ఇందులో కొద్దిగా ఉసిరి పొడిని కలపాలి. ఉసిరిలోని గుణాలు జుట్టు పెరుగుదలని ప్రోత్సహిస్తాయి.
తాగే ముందు.. ఈ జ్యూస్ హెల్దీ అయినప్పటికీ వీటి ప్రయోజనాలు వ్యక్తి నుండి వ్యక్తికి మారుతుంటాయి. కాబట్టి, తాగే ముందు ఎక్స్‌పర్ట్స్ సలహా తీసుకోవడం మంచిది.

# బరువు తగ్గడంతో పాటు మజిల్స్ పెరుగుతాయి..



మగవారు ఎక్కువగా తమ కండరాలని పెంచుకోవాలనుకుంటారు. వారు కచ్చితంగా తినాల్సిన ఫుడ్స్ ఏంటో ఇప్పుడు తెలుసుకోండి. ఈ ఫుడ్స్ తింటే బరువు తగ్గడంతో పాటు మజిల్స్ పెరుగుతాయి..
మజిల్స్ పెరగాలంటే కేవలం నాన్ వెజ్ మాత్రమే తినాలనే అపోహ చాలా మందికి ఉంటుంది. అలా కాకుండా వెజ్‌లో కూడా కొన్ని ఫుడ్స్ మజిల్స్‌ని పెంచుతాయి. మజిల్స్‌ని పెంచడంలో వర్కౌట్ ఎంత ముఖ్యమో, ఫుడ్ కూడా కీ రోల్ పోషిస్తుంది. అయితే, వెజిటేరియన్స్ ఏ ఫుడ్స్ తింటే మజిల్స్ పెరుగుతాయో తెలుసుకోండి.
నట్స్.. నట్స్‌లో కూడా ప్రోటీన్స్ ఎక్కువగా ఉంటాయి. కాబట్టి, బాదం, వాల్‌నట్స్ శరీరానికి అవసరమైన ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా ఉంటాయి. కాబట్టి, వర్కౌట్‌కి ముందు రోజూ కొన్ని నట్స్ తింటే కండరాల బలం, పెరుగుదలని మెరుగ్గా చేస్తుంది.
పెరుగు.. డైటలో ఉన్నవారికి పెరుగు కూడా మంచి ఫుడ్. ఇందులో ప్రోటీన్ కూడా ఉంటుంది. రోజూ ఉదయాన్నే పెరుగు తింటే ప్రో బయోటిక్ లక్షణాలు ఆరోగ్యాన్ని మెరుగ్గా చేస్తాయి. కండరాల పెరుగుదలని పెంచుతాయి. దీంతో కండర ద్రవ్యరాశిని పెంచుతుంది. క్వినోవా.. క్వినోవా తింటే బరువు తగ్గేందుకు హెల్ప్ చేస్తుంది. ఈ ఫుడ్ బాడీ బిల్డర్స్‌కి చాలా మంచిది. క్వినోవాలో ప్రోటీన్, ఐరన్, మెగ్నీషియం, విటమిన్ బి 6లు పుష్కలంగా ఉన్నాయి. కాబట్టి, అన్నం బదులు హ్యాపీగా తినొచ్చు. స్నాక్స్‌లా కూడా తినొచ్చు. పనీర్.. పాల ఉత్పత్తుల్లో ఒకటైన పనీర్‌లో ఎక్కువగా ప్రోటీన్స్ ఉంటాయి. ఇందులో చికెన్‌తో సమానమైన ప్రోటీన్ ఉంటుంది. కాబట్టి, కండరాలని పెంచుకోవాలనుకునేవారు వీటిని తింటే కొవ్వుని తగ్గించుకోవచ్చు. కాబట్టి, పనీర్ రెగ్యులర్‌గా తీసుకోవచ్చు. పప్పులు.. పప్పులు, కాయధాన్యాలు, చిక్కుళ్ళు కూడా ప్రోటీన్ సోర్సెస్. కండరాలని పెరుగుదలని పెంచి శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తాయి. కార్బోహైడ్రేట్స్ కూడా ఎక్కువగా ఉంటాయి. ఉంటాయి. కాబట్టి, పప్పులు, చిక్కుళ్ళు తినడం మంచిది.





శనగలు.. కండరాల పెరుగుదలని పెంచడంలో శనగలు కీ రోల్ పోషిస్తాయి. ఇందులో ఎక్కువగా కార్బోహైడ్రేట్స్, ప్రోటీన్ కంటెంట్ కండరాలు పెరుగుదలని ప్రోత్సహిస్తాయి. అవసరమైన కేలరీలు, కొవ్వుని బర్న్ చేస్తాయి. వీటిని తిన్న తర్వాత సంతృప్తికరమైన అనుభూతిని అందిస్తుంది. ఎక్కువసేపు ఆకలికాకుండా చేసి కేలరీలని తీసుకోకుండా చేస్తుంది. దీంతో బరువుని తగ్గిస్తుంది.

# సినిమాలో ఏఐ ట్రెండ్



మహ్మదన్ రఫీతో సోనూ నిగమ్ పాట కృత్రిమ మేధ ఏఐ సంగీత రంగంలోనూ సరికొత్త ట్రెండ్‌ను క్రియేట్ చేస్తోంది. ఏఐతో ఇప్పటి వరకూ దివంగత గాయకుల గొంతులను సినిమాల్లో వినిపించారు సంగీత దర్శకులు. ఇప్పుడీ ట్రెండ్‌ను గాయకుడు సోనూ నిగమ్ లైవ్ కాన్సర్ట్‌లోకి తెచ్చారు. లైవ్‌లో ఏఐ వినియోగించి దివంగత గాయకుడు మహమ్మద్ రఫీతో కలిసి డ్యుయెట్ పాడి ఔరా అనిపించారు. ఇటీవల జమ్మూకశ్మీర్‌లోని శ్రీనగర్‌లో సోనూ నిగమ్ కాన్సర్ట్ ఏర్పాటు చేశారు. అందులో రఫీకి సోనూ నిగమ్ అద్భుతమైన నివాళులర్పించారు. ఏఐ టెక్నాలజీని ఉపయోగించి రఫీతో గొంతుకలిపారు. స్క్రీన్‌పై రఫీ వీడియో, ఆయన గొంతు వినిపించడంతో అభిమానులు భావోద్వేగానికి గురయ్యారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'ఇది మరపురాని అనుభూతి' అని అభిమానులు పేర్కొనగా, 'ఏఐని సరిగ్గా ఉపయోగించారు.

ఇది కొత్త ట్రెండ్' అంటూ పలువురు ప్రశంసలు కురిపించారు. 1924 డిసెంబరు 24న జన్మించిన ఆయన ఎన్నో భాషల్లో వేల పాటలు పాడి రికార్డులు సృష్టించారు. ఆయన బయోపిక్ తీసేందుకు బాలీవుడ్‌లో సన్నాహాలు జరుగుతున్నాయి. ఇక సోనూ

నిగమ్ హిందీతో పాటు దక్షిణాది చిత్రాల్లోనూ సూపర్ హిట్ సాంగ్స్‌తో అలరిస్తున్నారు.

# వారణాసిలో మ్యూజిక్ అదుర్స్

## ఆరు పాటలుంటాయని హింట్ ఇచ్చిన కీరవాణి






ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ట్రెండింగ్‌లో ఉన్న సినిమా 'వారణాసి'. రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు హీరోగా తెరకెక్కుతోన్న ఈ యాక్షన్ అడ్వెంచర్ మూవీకి సంబంధించిన ప్రతి వార్త క్షణాల్లో వైరల్ అవుతోంది. ప్రజలు కూడా ఈ మూవీపై క్యూరియసిటీతో ఉన్నారు. తాజాగా చిత్ర సంగీత దర్శకుడు కీరవాణి ఈ సినిమాపై మ్యూజికల్ అప్‌డేట్ ఇచ్చారు. గోవా వేదికగా జరుగుతోన్న ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఇఫి) వేడుకలకు హాజరైన కీరవాణి.. 'వారణాసి'లో సంగీతం ఎవరూ ఊహించని స్థాయిలో ఉంటుందన్నారు. 'అభిమానులు ఈ చిత్రంలో అద్భుతమైన సంగీతాన్ని వింటారు. అంతకు మించి ఇప్పుడే ఈ ప్రాజెక్ట్ గురించి ఏం చెప్పలేను. 'వారణాసి'లో మొత్తం ఆరు పాటలు ఉంటాయి. మనం చేసే పని ఏదైనా కానీ.. దానిపై మనకు స్పష్టత, మనపై మనకు నమ్మకం ఉంటే ఏవిషయమూ గందరగోళంగా అనిపించదు. ఒత్తిడిగా కూడా ఉండదు. నాకు ఈ ప్రాజెక్ట్ విషయంలో ఎటువంటి గందరగోళం లేదని చెప్పారు. ఇప్పటికే ఈ సినిమాలో 'రణ కుంభ' ఆడియో సాంగ్ ప్రేక్షకులను ఆకట్టుకుంటూ యూట్యూబ్‌లో ట్రెండ్ సృష్టిస్తోంది. రాజమౌళి తెరకెక్కించే సినిమాలకు ఆయన సోదరుడు కీరవాణి సంగీతం అందిస్తారు. గతంలో వీరిద్దరి కాంబోలో వచ్చిన 'స్టూడెంట్ నెం. 1', 'యమదొంగ', 'మగధీర', 'ఈగ', 'బాహుబలి'లోని పాటలు నేటికీ సోషల్‌మీడియా రీల్స్‌లో వైరల్ అవుతూనే ఉన్నాయి.

ఇక వీరి కాంబోలో వచ్చిన 'ఆర్‌ఆర్‌ఆర్'లోని 'నాటు నాటు' పాటను ఆస్కార్ వరించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం 'వారణాసి'కి సంబంధించిన ఒక వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇందులో పలు భాషలకు చెందిన అగ్రతారలు నటిస్తున్న నేపథ్యంలో దీని బ్జడెట్‌పై వార్తలు వెలువడుతున్నాయి. వీరికి భారీ పారితోషికం ఇవ్వనున్నారని టాక్ వినిపిస్తోంది. ఇక ఈ చిత్రబ్జడెట్ ఏకంగా రూ.1100 కోట్లని ప్రచారం జరుగుతోంది. 2027 వేసవిలో ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.



# మహిళలు బలహీనులు కాదు..బలవంతులు

నటి రష్మిక మందన్నా కామెంట్స్

ప్రస్తుతం ఫుల్ ఫామ్‌లో దూసుకెళ్తున్న హీరోయిన్ రష్మిక మందన్నా, భాష ఏదైనా పట్టించుకోకుండా వరుస సినిమా ప్రాజెక్టులతో బిజీగా గడుపుతోంది. అదే వేగంతో విజయాలు కూడా అందిపుచ్చుకుంటూ స్టార్ హీరో రేంజ్ ఫ్యాన్‌బేస్‌ను సంపాదించుకుంది. తాజాగా విడుదలైన 'గర్ల్‌ఫ్రెండ్' సినిమాతో మరో హిట్ తన ఖాతాలో వేసుకున్న రష్మిక, సినిమాలకే కాకుండా సోషల్ మీడియాలో కూడా యాక్టివ్‌గా ఉండి అభిమానులతో కంటిన్యూ టచ్‌లో ఉంటుంది. ఇటీవల ఆమె స్త్రీశక్తి గురించి ఓ ఆసక్తికరమైన పోస్ట్‌ను షేర్ చేస్తూ అందరి దృష్టిని ఆకర్షించింది. అమ్మాయిలంతా ఏకమై నిలిస్తే ఆ శక్తిని ఎవరూ ఆపలేరని ఆమె స్పష్టంగా తెలిపింది. మహిళల మధ్య ఉండే భావోద్వేగ అనుబంధం వేరే స్థాయిలో ఉంటుందని, మంచి స్నేహితురాలితో దగ్గరైతే జరగబోయే విషయాలు ముందే అర్థమైపోతాయనే ఫీలింగ్ కలుగుతుందని చెప్పింది. స్త్రీలు ఒకరికొకరు మద్దతు ఇస్తే జీవితం మరింత సులభమవుతుందని, వారు బలహీనులు కాదు, ఎంతో ప్రేమతో, బలంతో ఉండే వ్యక్తులని రష్మిక పేర్కొంది. ఎల్లప్పుడూ తనతో ఉండే స్నేహితురాళ్లకు కృతజ్ఞతలు చెబుతూ, ప్రతి ఒక్కరి జీవితంలో కూడా ఇలాంటి మంచి ఫ్రెండ్స్ ఉండాలని కోరుకుంటు న్నానని ఆమె చెప్పింది.




# ప్రభాస్ ఫౌజీపై ప్రీక్వెల్

## ఊహాగానాలు...

ఇప్పటి వరకు రెబల్ స్టార్ 'ప్రభాస్' సీక్వెల్ మూవీస్ మాత్రమే చేశారు. రెండు భాగాలుగా వచ్చిన 'బాహుబలి' భారీ విజయాన్ని సాధించగా.. నెక్ట్స్ కల్కి 2, సలార్ 2 రెడీ అవుతున్నాయి. ఈ లిస్ట్‌లో రాజాసాబ్ కూడా ఉంది. అయితే ఇవన్నీ సీక్వెల్స్ మాత్రమే. ఇప్పుడు ఓ సినిమాకు ప్రీక్వెల్ ప్రయత్నాలు జరుగుతున్నట్టుగా తెలుస్తోంది. ప్రస్తుతం ప్రభాస్ నటిస్తున్న సినిమాల్లో 'ఫౌజీ' కూడా ఒకటి. సెకండ్ వరల్డ్ వార్ బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమాకు హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్నారు. వచ్చే ఏడాది ఆగష్టులో ఈ సినిమా రిలీజ్‌కు ప్లాన్ చేస్తున్నారు. ఇమాన్వీ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ వారు భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నారు. అయితే ఫౌజీ చిత్రానికి ప్రీక్వెల్ చేసే ప్లానింగ్‌లో ఉన్నారట రాఘవపూడి. ఇప్పటి వరకు వచ్చిన ఫౌజీ అవుట్ పుట్ పట్ల ప్రభాస్ చాలా హ్యాపీగా ఉన్నారట. హను వర్క్‌కు ఫిదా అవుతున్నాడట డార్లింగ్. అందుకే ఆయనతో మరో సినిమా చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా ఓ టాక్ ఉంది. ఇప్పుడు దాదాపుగా ప్రీక్వెల్ ఫిక్స్ అయినట్టేనని తెలుస్తోంది. అయితే ఫౌజీ రిజల్ట్‌ను బట్టి ఈ ప్రాజెక్ట్ ఉంటుందా?, ఉండదా? అనేది డిసైడ్ కానుంది. పౌజీ హిట్ అయితే ప్రీక్వెల్ ఉండే ఛాన్స్ ఉంది, లేదంటే లేదు. ఏదేమైనా ఫౌజీ మాత్రం మామూలుగా ఉండదనేది ఇండస్ట్రీ ఇన్‌సైడ్ టాక్. ఇందులో ప్రభాస్ సైనికుడిగా కనిపించనున్నారు. యుద్ధంలో పుట్టిన ప్రేమకథగా ఈ సినిమా ఉంటుందని ముందు నుంచి ప్రచారంలో ఉంది.




# ఆస్కార్ ఎంట్రీ పొందిన హోమ్‌బౌండ్

ఆస్కార్ 2026' కు భారత్ తరఫున అధికారిక ఎంట్రీ పొందిన చిత్రం 'హోమ్‌బౌండ్'. 'ది బెస్ట్ ఇంటర్నేషనల్ ఫీచర్' విభాగంలో సెలెక్ట్ అయిన ఈ సినిమాలో ఇషాన్ ఖట్టర్ , విశాల్ జెత్వా, జాన్వీ కపూర్ ప్రధాన పాత్రధారులు. సెప్టెంబరులో థియేటర్లలో విడుదలైన ఈ సినిమా ప్రస్తుతం ఓటీటీ 'నెట్‌ఫ్లిక్స్' లో స్ట్రీమింగ్ అవుతోంది. 23 చిత్రాలను వెనక్కినెట్టి అకాడమీ అవార్డుకు ఎంట్రీ పొందిన 'హోమ్‌బౌండ్'లో ఏముందన్నది చర్చిస్తున్నారు. అది ఉత్తరాదిలోని ఓ గ్రామం. చందన్ కుమార్ (విశాల్ జెత్వా), మహ్మద్ షోయబ్ (ఇషాన్ ఖట్టర్) మంచి స్నేహితులు. వేర్వేరు సామాజిక వర్గాలు, మతాలకు చెందిన వారు సమాజంలో అవమానాలకు గురవుతుంటారు. ఎలాగైనా ప్రభుత్వ ఉద్యోగం సాధించి, తమకంటూ గుర్తింపు పొందేందుకు ప్రయత్నాలు మొదలుపెడతారు. పోలీసు కావడమే ఇద్దరి లక్ష్యం. అలా కానిస్టేబుల్ పరీక్ష రాసినా.. ఫలితాల కోసం నిరీక్షించాల్సిన పరిస్థితి. కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉండటంతో షోయబ్ ఓ కంపెనీలో ఆఫీస్ బాయ్‌గా చేరతాడు. చందన్ డిగ్రీ చదివేందుకు.. తాను ఇష్టపడిన సుధా భారతి (జాన్వీ కపూర్) చదివే కాలేజీలో జాయిన్ అవుతాడు. ఆ తర్వాత ఊహించని రీతిలో చందన్, షోయబ్ మధ్య మనస్పర్థలొస్తాయి. దానికి కారణమేంటన్నదే కథ. వాస్తవ సంఘటనల ఆధారంగా రూపొందిన సినిమా ఇది. స్నేహం, వివక్ష, ప్రభుత్వ ఉద్యోగానికి ఉండే పోటీ, కొవిడ్ కష్టాలు.. ఇలా పలు పార్శ్వాలతో కూడిన ఈ కథను ఎవరే కోణంలో చూస్తే అదే ప్రధానాంశంగా అనిపిస్తుంది. నెమ్మదిగా సాగినా ఎమోషనల్‌గా కనెక్ట్ అవుతుంది. స్నేహితులైన చందన్, షోయబ్‌ల లక్ష్యమేంటన్నది ప్రారంభంలోనే అర్థమవుతుంది. ప్రభుత్వ ఉద్యోగానికి ఉండే తీవ్ర పోటీ, పరీక్ష రాసినా ఫలితం తేలకపోతే అభ్యర్థులు పడే మనోవేదన, ఒకవేళ పరీక్షలన్నింటిలో పాస్ అయినా పోస్టింగ్ ఆలస్యం కావడం, చివరకు సర్కారు కొలువుపై ఆశలు వదులుకుని ఏదో ఒక పనిలో చేరడం.. ఇలా మన చుట్టూ జరిగిన, జరుగుతున్న వాటిని కళ్లకు కడుతూ కథలోకి లీనమయ్యేలా చేశారు దర్శకుడు. చందన్ పాత్ర కోణంలో కుల వివక్ష, షోయబ్ పాత్ర వైపు నుంచి మతపరమైన ఇబ్బందులే ప్రధానాంశాలు. స్నేహితుల మధ్య గొడవ జరిగినప్పటి నుంచి స్టోరీ ఎమోషనల్‌గా సాగుతుంది.

# మోహన రాగ మ్యూజిక్ లాంచ్ చేసిన మంచుమనోజ్



టాలీవుడ్ నటుడు మంచు మనోజ్ తన కెరీర్‌లో కొత్త అధ్యాయాన్ని ఆరంభించారు. ఈసారి సినీ సెట్‌లో కాదు? సంగీత ప్రపంచంలోకి అడుగుపెట్టారు. ఆయన కొత్త మ్యూజిక్ లేబుల్ 'మోహన రాగ మ్యూజిక్' శనివారం అధికారికంగా లాంచ్ అయింది. చాలా ఏళ్లుగా తన మనసులో దాగి ఉన్న ఈ కల నేడు నెరవేరిందని మనోజ్ భావోద్వేగంగా వెల్లడించారు. ట్విటర్‌లో 'మోహన రాగ మ్యూజిక్' పేరుతో ఓ సరికొత్త సంగీత సంస్థను ప్రారంభించబోతున్నట్లు చెప్పుకొచ్చారు మంచు మనోజ్. మ్యూజిక్ అంటే తనకు ఎంతో ఇష్టమని? ఈ సంస్థ ద్వారా న్యూ యంగ్ టాలెంట్‌ను ప్రోత్సహించనున్నట్లు చెప్పుకొచ్చాడు. 'లోకల్ హార్ట్స్, గ్లోబల్ బీట్' అంటూ క్యాప్షన్ ఇచ్చారు. సంగీతం ఎల్లప్పుడూ నా ఎస్కేప్. నా ఎక్స్‌ప్రెషన్, నా నిజం. ఈ రోజు ఆ జర్నీ డెవలప్ అవుతోంది. నా కొత్త ప్రపంచ మ్యూజిక్ వెంచర్ ఇంట్రడ్యూస్ చేస్తున్నాను. మోహన రాగ మ్యూజిక్? యంగ్ టాలెంట్, కరేజ్, నిర్భయమైన సృజనాత్మక కోసం నిర్మించాం అని మంచు మనోజ్ స్పష్టం చేశాడు. నటుడిగా ఎన్నో సినిమాల్లో తనకంటూ ప్రత్యేకమైన మార్క్ సంపాదించిన మనోజ్, సంగీతంపై కూడా మంచి పట్టు ఉన్న సంగతి చాలా మందికి తెలియదు. పోటుగాడు సినిమాలో 'ప్యార్ మే పడిపోయా' పాటను స్వయంగా పాడారు. కరోనా సమయంలో విడుదల చేసిన 'అంతా బాగుంటాంద్రా' పాటకు విపరీతమైన స్పందన వచ్చింది అంతేకాదు పిస్తా పిస్తా, ఎన్నో ఎన్నో, ప్రాణం పోయే బాధ వంటి పాటలకు లిరిక్స్ కూడా రాశారు. అతని స్వరంలో ఉండే సహజమైన ఎమోషన్,

సంగీతాన్ని వ్యక్తీకరించే తీరు ప్రత్యేకమని ఆయన అభిమానులు అప్పుడప్పుడూ

చెబుతుంటారు. మనోజ్ తండ్రి డాక్టర్ మంచు మోహన్ బాబు, అన్న మంచు విష్ణు, అక్క లక్ష్మీ మంచు సినిమాలకు సంగీతం,

యాక్షన్ విభాగాల్లో కూడా పనిచేసిన విషయాన్ని మనోజ్ గుర్తుచేశారు. మోహన రాగ అనే పేరుకు తనకూ, తన కుటుంబానికీ ప్రత్యేకమైన అనుబంధం ఉందని తెలిపారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,